కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 02 మార్చి 2024 | 14పేజీలు

## నిర్లక్ష్యానికి నిలువుటద్దం ఈ దారి

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో అసంపూర్తి పనులు - నిలిచిపోయిన రాకపోకలతో ప్రజల అవస్థలు

సూర్య, రాయికల్



(వివరాలు 2లో)



## శిథిలావస్థలో సర్కార్‌బడులు

- పెచ్చులూడుతున్న పాఠశాలల పైకప్పు
- భయాందోళనలో విద్యార్థులు,తల్లితండ్రులు
- పట్టించుకుని విద్యాశాఖ అధికారులు
- శిథిలావస్థలో ఉన్న పల్లిమక్త ప్రాథమిక పాఠశాల
- పాఠశాల గదుల్లో పెచ్చులూడుతున్న శ్లాబ్
- గత వర్షాకాలంలో వర్షపు నీటితో నిండిన పాఠశాల

**సూర్య కోనరావుపేట**

ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన సర్కార్ బడుల పరిస్థితి మాత్రం మారడం లేదు. గత ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంలో పాఠశాలల మరమ్మత్తులు, నూతన భవనాలు నిర్మాణాలకు చేపట్టిన పనులు పూర్తికాక ఎక్కడి అక్కడే ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల అలసత్వమో పాలకుల నిర్లక్ష్యమో గానీ కోనరావుపేట (మిగతా 2లో)



(ఫైల్‌ఫోటో)

## ధరణి సమస్యల పరిష్కారానికై స్పెషల్ డ్రైవ్

- పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి మార్చి 9 వరకు నిర్వహణ
- అధికారులకు ప్రత్యేక అధికారాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డు మేనేజ్మెంట్ సిస్టంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్లియర్ చేయడానికి మార్చి 1 నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ ప్రారంభించింది. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలిం చేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న రెండు లక్షల 45 వేలకు పైగా దరఖాస్తులను పరిష్కరించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేసేందుకు తహసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల, నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేశారు. బృందంలో అందుబాటులో జిల్లాలోని పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను క్షుణ్ణంగా (మిగతా 2లో)



## ఇంటర్, ఎస్ఎస్‌సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఏ చిన్న పొరపాటు జరిగిన అధికారులదే బాధ్యత
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇంటర్, ఎస్ ఎస్ సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో (మిగతా 2లో)



## ఇసుక క్వారీల నిర్వహణపై రైతులు ఆగ్రహం



- పట్టింపు లేని టీఎస్ఎండీసీ అధికారులు
- లారీలను నిలిపివేసి నిరసన తెలిపిన రైతులు

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని ఇసుక క్వారీల నిర్వహణ ద్వారా ఏర్పడిన గుంతల్లో ఎర్రమట్టి దుబ్బ పోయడంతో రోడ్ల పక్కన ఉన్న పంట పొలాల్లో విపరీతమైన ఎర్రమట్టి దుమ్ము పడి ఎకరాల కొద్ది పంట పొలాలు నాశనమై నష్ట పోతున్నామని నీళ్లను రోడ్లపై పిచికారి చేయకపోవడంతో పంట పొలాలు పాడవుతున్నాయి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ లారీలను నిలిపివేశారు. మంథని

- ముత్తారం ప్రధాన రహదారి వెంట కిలోమీటర్ల మేర నిలిచి పోయిన లారీలతో వాహణ దారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడి, ప్రయాణికులు తీవ్ర

(మిగతా 2లో)



# నిర్లక్ష్యానికి నిలువుటద్దం ఈ దారి

**- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో అసంపూర్తి పనులు.** **- నిలిచిపోయిన రాకపోకలతో ప్రజల అవస్థలు**

**సూర్య, రాయికల్**

పని మాట దేవుడెరుగు.. పైసలు వస్తే చాలు మాకు అనే చందంగా మారింది రాయికల్ లో కాంట్రాక్టర్ల పనితీరు. పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే,అట్టి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు మాత్రం పనులు చేస్తామని చెప్పి, అసంపూర్తి పనులు చేస్తూ ప్రజలకు అవస్థలు పెడుతున్నారు. రాయికల్ మున్సిపల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఒకటో వార్డులో కాంట్రాక్టర్ రోడ్డు పనులు అసంపూర్తిగా చేసి వదిలేయడంతో,ప్రజల అవస్థలు పడుతున్నారు.అంబేద్కర్ విగ్రహం నుండి గాయత్రి మెస్ వరకు డ్రైనేజీ పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ అసంపూర్తిగా చేసి వదిలేయడంతో ఓ పక్క మురికి కూపం,మరోపక్క రహదారి మూసుకుపోవడంతో అట్టి కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాంధీ చౌక్ నుండి రామాజీపేట వెళ్లే రహదారిని కలుపుతూ ఓ ప్రైవేట్ క్లినిక్ వీధిలో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్, అట్టి పనులను అర్ధాంతరంగా నిలిపివేయడంతో కాలనీలోని ప్రజలకు రాకపోకలు జరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 5 నెలలు గడుస్తున్న రోడ్డు పనులు చేపట్టకపోవడం డ్రైనేజీ మీద కల్వర్టు కట్టి వదిలేయడంతో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి.ప్రజలు నడిచే విధంగా నామమాత్రపు పనులు సైతం చేయకపో



వడంతో అట్టి కాలనీ ప్రజలు కాంట్రాక్టర్ పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పాలకవర్గ స్పందించి ఇట్టి వీధిలో చరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని,లేనియెడల కనీసం ప్రజలు నడిచే విధంగానైనా కల్వర్టు వద్ద మట్టి పోయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఇంటర్, ఎస్ఎస్సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**(మొదటి పేజి తరువాయి)**

ఇంటర్, పదో తరగతి పరీక్షలు, ప్రజాపాలన సహాయ కేంద్రాల ప్రారంభంపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నుంచి కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా శాంత కుమారి మాట్లాడుతూ పరీక్షల్లో ఏ చిన్న పొరపాటు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రానికి చేరుకునే సమయం నిమిషం గడువు కాకుండా 3,4 నిమిషాల వరకు మినహాయింపు ఇవ్వాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని ఆదేశించారు. ప్రతి రోజు పరీక్షలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సమీక్షలు జరుపుతూ ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లాల్లో ప్రజా పాలన సహాయ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల ఎంట్రీ సమయంలో జరిగిన తప్పొప్పుల సవరణకు సహాయ కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డీఐఈఓ జగన్మోహన్ రెడ్డి, డీఈసీ మెంబర్స్ కే రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, జడ్పీ సీఈవో ఎం శ్రీనివాస్, డీఈవో జనార్దన్ రావు, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ గంగాధర్, కొత్తపెల్లి, చొప్పదండి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లు రమేశ్ , నాగరాజు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా పాలన సహాయ కేంద్రాలను వెంటనే ప్రారంభించండి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

జిల్లాలో ప్రజా పాలన సహాయ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ సబ్సిడీ, గృహ జ్యోతి పథకాల అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పథకాల అమలులో లబ్ధిదారుల ఇబ్బందులు తీర్చేందుకుగాను ప్రజాపాలన సహాయ కేంద్రాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించాలని పేర్కొన్నారు.

# ధరణి సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

**(మొదటి పేజి తరువాయి)**

స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేసేందుకు తహసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల, నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేశారు. బృందంలో అందుబాటులో ఉన్న రెవెన్యూ కార్యదర్శి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న పారా లీగల్, కమ్యూనిటీ సర్వేయర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు. జిల్లాలోని పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్ జీరో చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్, సంబంధిత తహసిల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను డిస్పోజ్ చేయాలని, దీని కోసం మండలంలో రెవెన్యూ అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు.

పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుందని , టీఎం 4,10,14,32 మొదలగు మాడ్యుల్స్ లలో ఉన్న సక్సెషన్, జిపిఏ/ఎస్.పీ.ఏ, భూ రికార్డుల అంశాలలో ఫిర్యాదులు, ఖాతా మేర్జింగ్ సంబంధిత దరఖాస్తులు తహసిల్దార్ స్థాయిలోరికార్డులు పరిశీలించి, క్షేత్రస్థాయి సిబ్బంది అందించిన నివేదికల ప్రకారం తహసిల్దార్ సదరు దరఖాస్తులను ఆమోదం లేదా తిరస్కరించాలని, తిరస్కరించిన దరఖాస్తులకు తగిన కారణాలు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.

టీఎం 7,16,20,22,26,33 మాడ్యుల్స్‌లో ఉన్న నాలా (పాస్ బుక్ లేకుండా), భూ సేకరణ ఫిర్యాదులు, ఎన్.ఆర్.ఐ పోర్టల్, సంస్థల పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసులు, మిస్సింగ్ సర్వే నెంబర్, విస్తీర్ణ సవరింపు (5 లక్షల విలువ వరకు) మొదలగు దరఖాస్తులను తహసిల్దార్లు క్షేత్రస్థాయి లో విచారణ నిర్వహించి సిఫార్సులతో రెవెన్యూ డివిజన్ అధికారికి పంపాలని, సదరు రెవెన్యూ డివిజన్ అధికారి ఆ దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకోవాలని, తిరస్కరించే దరఖాస్తులపై కారణాలను తెలియజేయాలని పేర్కొన్నారు.

కె & ఎల్ ఫారం, టిఎం 3,4,15,23,24, 31, 33 మాడ్యుల్స్‌లో ఉన్న మ్యుటేషన్,అసైన్ భూముల సక్సేషన్ (పిపిబి లేకుండా), ప్రొహిబిటెడ్ జాబితా ఆస్తుల సమస్యలు, పట్టా పాస్ పుస్తకం సెమీ అర్బన్ ల్యాండ్ పట్టా పాస్ పుస్తకం కోర్టు కేసులు, నాలా కన్వర్జేషన్, పట్టా పాస్ పుస్తకంలో సవరింపులు మొదలగు దరఖాస్తులపై కలెక్టర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని, కె&ఎల్ ఫారం దరఖాస్తులను రెవెన్యూ డివిజన్ అధికారి, మిగిలిన మాడ్యూల్స్ దరఖాస్తులను తహసిల్దారులు క్షేత్రస్థాయిలో విచారించి నివేదిక అందించాలని, వాటి ఆధారంగా కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు.

ప్రతి బృందానికి కేటాయించిన పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి 7 రోజుల్లో డిస్పోజ్ చేయాలని అన్నారు.

క్షేత్రస్థాయిలో విచారణకు వెళ్లే ముందు దరఖాస్తుదారులకు అవసరమైన డాక్యుమెంట్లతో సిద్ధంగా ఉండాలని సమాచారం అందించాలని అన్నారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తుల డిస్పోజల్ పురోగతి తెలియజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లు, సంభందిత రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ధ్రువ పత్రాలు సృష్టించి మోసానికి పాల్పడ్డ భార్య భర్తల ఇరువురిని అరెస్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వ్యాపారి వద్ద నుండి 56 లక్షల డబ్బు అప్పుగా తీసుకుని, హామీగా తమ మూడు ఎకరాల ముప్పైతొమ్మిదిన్నర గుంటల భూమిని మార్టిగేజ్ చేయించి, తిరిగి వ్యాపారి కి తెలియకుండా నకిలీ ధ్రువ పత్రాలు సృష్టించి ఇతరులకు అమ్మి మోసానికి పాల్పడ్డ భార్య భర్తల ఇరువురిని గంగాధర సబ్ ఇన్స్పెక్టర్ అభిలాష్ అరెస్ట్ చేసి రిమాండు తరలించినారు. కరీంనగర్ గాంధీనగర్ కి చెందిన సింగిరెడ్డి మోహన్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి వ్యాపారి వద్దనుండి 2016 లో గంగాధర మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మాల కనకయ్య ముప్పై లక్షల రూపాయలు , 2017 లో మరో ఇరువై ఆరు లక్షల రూపాయలు అప్పుగా తీసుకుని హామీగా మాల కనకయ్య అతని భార్య మాల మంజుల తన పేరిట ఉప్పర మల్యాల రెవిన్యూ గ్రామ శివారులో వున్న మూడెకరాల ముప్పైతొమ్మిదిన్నర గుంటల భూమిని మోహన్ రెడ్డి పేరిట మార్టిగేజ్ చేయడమే గాక రెండు బ్యాంకు చెక్కులను సైతం ఇచ్చారు . ఇట్టి విషయాన్నీ దాచి పెట్టి అదే భూమిపై నకలు ధ్రువపత్రాలు సృష్టించి వేరే వ్యక్తులకు విక్రయించారని, విషయం తెలుసుకుని నిందితులను నిలదీసిన బాధితుడు మోహన్ రెడ్డిని చంపుతామని బెదిరింపులకు గురిచేసారని, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంగాధర పోలీస్ స్టేషన్ నందు గురువారం నాడు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో ఫిర్యాదులో తెలిపిన విషయం వాస్తవమేనని తేలినందున భార్యాభర్తలయిన మాల కనకయ్య, మాల మంజుల ఇరువురిని అదుపులోకి తీసుకుని గౌరవ కోర్టులో హాజరు పరచగా కేసును పరిశీలించిన గౌరవ మేజిస్ట్రేట్ నిందితులిద్దరికి 14 రోజుల రిమాండ్ విదించినందున, వారిని జైలుకు తరలించారు.

# శిథిలావస్థలో సర్కార్ బడులు

**(మొదటి పేజి తరువాయి)**

మండలంలోని కొలనూర్,పల్లిమక్త పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.కనీసం మన ఊరు మన బడి కార్యక్రమంలో కూడా నిధులు కేటాయించకపోవడం గమనార్హం. కోనరావుపేట మండల వ్యాప్తంగా 45 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 12 ఉన్నత పాఠశాలలు,4 ప్రాథమికోన్నత పాఠశాలలు,29 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. అన్ని పాఠశాలల్లో కలిపి మొత్తం 3208 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

**శిథిలావస్థలో పల్లిమక్త ప్రాథమిక పాఠశాల...**

మండలంలోని పల్లిమక్త ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది.పాఠశాల పైకప్పు పెచ్చులూడుతుంది. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే పాఠశాల గదులు మొత్తం వర్షపు నీటితో నిండిపోయి స్కూల్ బంద్ చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని ,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తల్లితండ్రులు వాపోతున్నారు.ప్రస్తుతం పాఠశాలలో 36 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులోనే ఒక గది అంగన్వాడి సెంటర్ కూడా నడుస్తుంది.వర్షాకాలంలో మాత్రం విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని,ఉన్నతాధికారులకు, పాలకులకు విన్నవించినా పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు స్పందించి పల్లిమక్త, కొలనూర్ గ్రామాల్లోని శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను ప్రమాదాలు జరగకముందే కూల్చివేసి నూతన భవనాలను నిర్మించాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఇసుక క్వారీల నిర్వహణపై రైతులు ఆగ్రహం

**(మొదటి పేజి తరువాయి)**



అవస్థలు పడ్డారు. వివరాల్లోకి వెళితే.. ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం లో ఇసుక క్వారీలు నడుస్తున్నాయి. కొద్దిరోజులుగా లారీలు వందల సంఖ్యలో వచ్చి బారులు తీరి ఉంటున్నాయి. టీఎస్ఎండీసీ అధికారులు అధిక మొత్తంలో ఆన్లైన్లో క్వాంటీటీ పెట్టడం వల్లే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తుండగా, ముత్తారం, ఓడేడు ఇసుక రీచ్లో కి రోజుకు సుమారు 150 నుంచి 200 లారీలు తరలివస్తున్నాయి. ముత్తారం లారీలు వందల సంఖ్యలో నడవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన, లారీలు ఆపిన నామమాత్రం మెయింటినెన్స్ తో సరిపెట్టారు. రోడ్లపై నీరు పిచికారి చేయడం కూడా మర్చిపోయి వ్యవహరిస్తూ ఉండడంతో పంట పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, రైతులు లారీలను ఆపడంతో ముత్తారం, దర్యాపూర్ మోడల్ స్కూల్ వరకు మూడు నాలుగు కిలోమీటర్ల మేర లారీలు నిలిచిపోయాయి. ఫలితంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురై, ప్రయాణికులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ విషయంలో టిఎస్ఎండిసిపిఓ ను రైతులు చరవాణిలో సంప్రదించి రోడ్డుపైన పోసిన మట్టి దుమ్ముతో పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిని నష్టపోతున్నామని అడగగా శనివారం ఉదయం 10 గంటల వరకు వచ్చి రైతులందరితోని మాట్లాడుతానని అప్పటివరకు ఇసుక క్వారీల నిర్వహణ బంధు ఉంటుందని వివరణ ఇచ్చారు. దానితో రైతులు శాంతించి లారీలను వదిలివేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నూనేటి కృష్ణ, పింగళి సుధాకర్ రెడ్డి, పింగిలి నాగరాజు, ఎనగందుల సమ్మయ్య, ఎనగందుల రమేష్, పరుపాటి దేవేందర్ రెడ్డి, కళ్యాణపు రాయమల్లు, కాల్వ రమణారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న ఎస్సై సందీప్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల ఎస్సై సందీప్ శుక్రవారం రోజు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నారు. ఉదయం సుమారు ఆరు గంటల ప్రాంతములో ఎస్సై సందీప్ అతని సిబ్బంది కలిసి పెట్రోల్లింగ్ చేయుచుండగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమముగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని, సీజ్ చేసి, కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇకపై ఎలాంటి అనుమతి లేకుండా అక్రమముగా ఇసుకను తరలిస్తున్నట్లయితే ఆ వాహనములను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ తెలిపారు.

# చదువులో హీరోయిజం చూపించండి

## - చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థులు చదువులో హీరోయిజం చూపించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని ముకం ాంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన) లో స్నేహిత కార్యక్రమం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచిగా చదువుతేనే ఉన్నత శిఖరాలను అధిరో హించవచ్చని తెలిపారు. ఎవరి నుంచైనా శారీరకంగా, మానసికంగా ఇబ్బం దులు పడ్డ, అన్యాయానికి గురైనా విద్యార్థులు అధికారులకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కాచెల్లెలు, తల్లిదండ్రులను గౌరవించాలని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలని, తద్వారా సమాజంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని, తప్పులు చేసే ఛాన్స్ ఇవ్వవద్దని పేర్కొన్నారు. సెల్ ఫోన్లను ఎక్కువగా వాడవద్దని, అవసరం ఉన్న సమయంలోనే ఉపయోగించాలని సూచించారు. విద్యార్థులు ఆపద సమయంలో 1098కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జనార్దన్ రావు, మార్కెటింగ్ అధికారి పద్మావతి, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కృపారాణి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శాంత, పాఠశాల హెచ్ఎం ఎస్కే చాంద్, తదితరులు పాల్గొన్నారు.

**మ్యూజియాన్ని ఆధునీకరించండి**

ప్రభుత్వం ఉన్నత పాఠశాల (పురాతన) లో ఉన్న మ్యూజియాన్ని ఆధునీకరించాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అధికారులకు సూచించారు. శు క్రవారం మ్యూజియం భవనాన్ని పరిశీలించారు. పురాతనైన మ్యూజియం భవనాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొ న్నారు. ఇందుకు తగిన అంచనాలను రూపొం దించాలని, దీంతో నిధులు మంజూరు చేస్తానని అధికారులను ఆదేశించారు.



# 30 నిమిషాల్లో 25 అంశాలు ఆమోదం

## - మున్సిపల్ సమావేశ తీరుపై కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆగ్రహం

**సూర్య జమ్మికుంట**

శుక్రవారం జరిగిన జమ్మికుంట మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం వివాదాస్పదంగా మారింది ఉదయం 11 గంటలకు అధికారులు సమావేశం ఏర్పాటు చేయగా అధికార పార్టీకి చెందిన 14 మంది కౌన్సిలర్లు అరగంట ఆలస్యం వచ్చేసరికి మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం పూర్తి చేశారు 25 అంశాలతో కూడిన సమావేశ ఎజెండాను ఆమోదించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు 30 నిమిషాల్లో ఎజెండా అంశాలను చదవడం పూర్తి కాదని అలాంటిది సమావేశాన్ని ఎలా పూర్తి చేశారని ప్రశ్నించారు సమావేశ అజెండాలో ఉంచవలసిన అంశాలను ప్రజా సమస్యలను కౌన్సిలర్లతో చర్చించి నిర్ణయించాల్సి ఉండగా మున్సిపల్ చైర్మన్ ఏకపక్షంగా ఎజెండాను తయారు చేశారని ఆరోపించారు ప్రజా సమస్యలను పక్కకు పెట్టి అవినీతికి కొమ్ముకాస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు గత మీటింగ్లో ఉన్న అంశాలను కూడా తిరిగి ఈ మీటింగ్ లో చేర్చారని ఆరోపించారు తాము వారి అవినీతిపై ప్రశ్నిస్తామన్న భయంతోనే 30 నిమిషాల్లో సమావేశాన్ని ముగించారని విమర్శించారు ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కు మంత్రులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు కాగా ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ ను ప్రశ్నించగా నిర్ణయించిన సమయానికి 11 మంది సభ్యులు ఉన్నందున నిబంధన ప్రకారం మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించామని స్పష్టం చేశారు స్థానిక రాజకీయాలకు తనను బాధ్యున్ని చేయవద్దని కోరారు రెండోసారి అజెండాలో వచ్చిన అంశాలను తొలగిస్తున్నట్లు తెలిపారు విలేకరుల సమావేశంలో పొనగంటి మల్లయ్య దిడ్డి రాము రావికంటి రాజకుమార్ బొంగోని వీరన్న సాయిని రమ పిట్టల స్వాతి రమేష్ దేశిని రాధా సదానందం మారేపల్లి బిక్షపతి పొనగంటి రాము పొన్నగంటి సారంగపాణి కుతాడి రాజయ్య కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి పాల్గొన్నారు

# జమ్మికుంటలో పత్తి ధర ఏ7350

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పత్తి మార్కెట్ కు శుక్రవారం 50 వాహనాలలో 525 క్వింటాల విడిపత్తిని రైతు లు విక్ర యానికి తీసుకు వచ్చారు నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన వ్యాపా రులు విడిపత్తికి గరిష్ట ధర 7350 కనీస ధర 6400 మోడల్ ధర 7200తో కొనుగోలు చేశారు శని ఆది వారాలు మార్కెట్కు సెలవు ఉంటుందని తిరిగి సోమవారం మార్కెట్ ప్రారంభమవుతుందని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ తెలిపారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యారులకు

## జాతీయ అస్ట్రోనమీ, సైన్స్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థులకు పోటి పరీక్షల పట్ల ఆసక్తి కల్గించాలని.. విజయం పొందేటట్లుగా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారు వివిధ అంశాలలో నిపుణులు అవుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు . కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు అస్ట్రోనమి, సైన్స్ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా సంబంధిత విషయాలను తెలియజేయడం ద్వారా పట్టు సాధించవచ్చని చెప్పారు. విద్యార్థులకు ప్రాథమికంగా వివిధ అంశాల పట్ల పట్టు సాధించేవిధంగా ప్రేరేపించాలని మరియు భారతదేశ శ్రీనివాస రామానుజన్ , ఆర్యభట్ట మరియు తదితరుల నుంచి స్ఫూర్తిని పొంది నూతన ఆవిష్కరణలకు ప్రేరణ కల్పించాలని కోరారు.విద్యార్థులకు తరగతిగదుల్లో ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పిస్తామని, విషయాలను తెలియపర్చడం జరుగుతుందని చెప్పారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిద పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీపరీక్షల సంస్థ వారైన నవార్స్ ఎడ్యుటెక్ వారు నిర్వహించిన అష్టనావి సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడ్ లో పాఠశాలకు చెందిన కె. సుచిత్ రెడ్డి, 5 వ తరగతి, ఎస్.పి.క్రిష్ణ చైతన్యచ, 6 వ తరగతిలు మొదటి దశలో చాలా అద్భుతంగా రాణించారని, రెండవ దశకు కూడా ఎంపికైనారని హార్షం వ్యక్తం చేశారు. ఇద్దరు విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలను సాధించాలని శుభాబినందనలు తెలియజేశారు. ఈ సమా వేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు ప్రగతి సంఘం డైరెక్టర్లుగా మూగల మొగిళి, బండి రవీందర్ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడి పల్లి గ్రామంలోనీ రైతు వేదికలో శుక్రవారం రైతు ప్రగతి సంఘం డైరెక్టర్ల ఎన్నికలు నిర్వహి ంచారు. మడిపల్లి రైతు ప్రగతి సంఘంలో 147 మంది సభ్యులు ఉన్నారు. రైతు ప్రగతి సంఘం డైరెక్టర్ల ఎన్నికలు నిర్వహించగా మూగల మొగిళి, బండి రవీందర్ లను డైరెక్టర్లుగా రైతు ప్రగతి సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా ఎన్నికైన మూగల మొగిళి, బండి రవీందర్ లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్మల్ని డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మడిపల్లి రైతు ప్రగతి సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్పంచ్ మూగల పరుశరాములు, మాజీ ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, బుర్ర సాగర్, గ్రామ రైతులు ఎగ్గేటి కుమారస్వామి, ఎగ్గేటి సదానందం, పసరగొండ శ్రీనివాస్, చింతల రాజిరెడ్డి, వరికెల శ్యామ్ రావు, కస్తూరి రాములు, రైతు ప్రగతి సంఘం సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పని చేయాలి

## - యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో రాబోయే ఎన్నికల్లో తప్పని సారిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పని చేయాలని కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్ పిలుపునిచ్చారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శుక్రవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ పార్లమెంటు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ మాట్లాడుతూ జాతీయ నాయకత్వం, రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ పరిధిలోని ప్రతి మండల, గ్రామ అధ్యక్షుల మరియు సభ్యుల నియామకం 2 రోజులో పూర్తి చేయాలి అని ఆదేశించారు.గత అసెంబ్లీ ఎన్నికలలో పని చేసిన విధంగా బూత్ జోడో ద్వారా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలి అని పిలుపునిచ్చారు. పార్ల మెంట్ ఎన్నికల కోసం వెంటనే డోర్ టు డోర్ ప్రచారం మొదలు పెట్టాలి అని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటిల గురించి విశ్వతంగా ప్రచారం చేయాలి అని బీజేపీ బీఆర్ఎస్ చేస్తున్న అబ్బద్ధపు ప్రచారాన్ని తిప్పి కొట్టి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రచారం వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి కృష్ణ పులి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్ పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ గ్రహీత మనోజ్ కుమార్ కు సన్మానం

**సూర్య, వీణవంక**



పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవి ద్యాలయం 16 వ స్నాతకోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఎంఏ లింగ్విస్టిక్స్ (భాషా శాస్త్ర) విభాగంలో ప్రథమ స్థానం పొందిన కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విశ్వకర్మ విద్యార్థి సజ్జనపు మనోజ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ తంగేడ కిషన్ రావు ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న విషయం విధితమే ఈ సందర్భంగా శుక్రవారం పోతిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ పద్మ కుమార్, మాజీ వార్డు సభ్యులు కొలిశెట్టి మొండయ్య, రజక సంఘం నాయకుడు పైడిపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం సభ్యులు దూలం శ్రీనివాస్, బండారి సంపత్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్స్ తినిపించి అభినందనలు తెలిపారు. తన తమ్ముడికి గోల్డ్ మెడల్ వచ్చిన సందర్భంగా గ్రామ మాజీ ఎంపీటీసీ, మిగతా సభ్యులు అభినందించిన సందర్భంగా వారి అన్నయ్య సజ్జన ప్రవీణ్ కుమార్, తండ్రి సజ్జనపు రవీందర్, మనోజ్ కుమార్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయం చేయాలంటూ తహశీల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన కిష్టయ్య గత 20 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల సమీప ఇసుక క్వారీ యజమాని తన వ్యవసాయ భూమిలో బండలు కుప్పగా వేయడాన్ని తప్పు పడుతూ యజమానినీ నిలదీశాడు. దీనికి బదులుగా యజమాని ప్రభుత్వ స్థలంలో తాము క్వారీ నిర్వహిస్తున్నామని భూమి కూడా ప్రభుత్వ స్థలంలో ఉన్నందున లీజ్ తీసుకున్న తనకు సర్వ హక్కులు ఉంటాయని జవాబు ఇచ్చాడని, నాకు న్యాయం చేయాలని బాధితుడు శు క్రవారం తహశీల్దార్ కార్యాలయం ముందు గ్రామస్తులతో కలిసి ధర్నా చేశారు. వెంటనే తహశీల్దార్ తిరుమల్ రావు స్పందించి తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.



# వయోధికులకు చట్టం ఆసరా

## -సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



సూర్య -కోరుట్ల

సీనియర్ సిటీజన్స్(వయో వృద్ధుల) కోసం చట్టం ఆసరాగా ఉందని,వయోధికుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో వయోధికుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టంపై వయోధికులకు అవగాహన కల్పించారు. వయో వృద్ధులు తమను నిరాదరిస్తున్న కొడుకులపై పెట్టిన కేసుల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ ముఖ్య అతిథిగా, ప్రధాన వక్తగా హాజంయ్యారు. నిరాదరణకు గురైన వయోధికులైన తల్లిదండ్రులు సంబంధించిన రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఆర్డీవో తీర్పును పాటించకపోతే 3 నుంచి 6 నెలల జైలు శిక్ష విధించేవీలుందన్నారు. జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో జిల్లాలో ఆర్డీవో లు వృద్ధుల కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని పేర్కొన్నారు. 80 ఏళ్ల వయోధికులకు ఎన్నికల కమిషన్ ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించిందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ రాష్ట్రంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన అసోసియేషన్ అంటూ వయో వృద్ధులైన తల్లిదండ్రులకు అండగా ఉంటుందన్నారు. కోరుట్ల డివిజన్‌లో తమ అస్సోసియేషన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, మెట్ పల్లి డివిజన్ లో అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్ లను వయోవృద్ధులైన తల్లిదండ్రులు సంప్రదిం చాలని సూచించారు. కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు, కౌన్సెలింగ్ అధికారి పబ్బా శివానందం మాట్లాడుతూ కేంద్రంలో తమ అసోసియేషన్ కార్యాలయ కౌన్సెలింగ్ కేంద్రం కు ప్రహరీ గోడ నిర్మాణం త్వరలోనే చేయిస్తామని హామీ ఇచ్చిన కోరుట్ల ఎమ్మెల్యేడాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు, అసోసియేషన్ కు అన్ని విధాలా సహకారం ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనేతలు జువ్వాడి నర్సింగారావు, కృష్ణా రావులకు ,నిజామాబాద్ ఎం.పి. దర్మపురి అరవిందుకు తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. చట్టంలో 2019లో చేసిన సవరణలను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించాలని ,అందుకు రాజకీయాలకు అతీతంగా సహకరిం చాలని కోరారు. ఈ అవగాహన సమావేశంలో జిల్లాఉపాధ్యక్షుడు, కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన మంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు కౌన్సెలింగ్ అధికారులు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి ఎన్.లక్ష్మీనారాయణలు, ఉపాధ్యక్షుడు ఎం.డి .సైఫోద్దిన్, సంయుక్త కార్యదర్శులు లక్ష్మీకాంతం, రాజయ్య, చిలుక గంగారాం, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, మాచాపూర్ వెంకటేశ్వరరావు, సాజిద్ అలీ, కతలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపురెడ్డి, మేడిపల్లి అధ్యక్షుడు ఒద్దినేని గోవర్ధన్ రావు, కార్యదర్శి ఎండి. బురాణోద్దీన్, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

సూర్య ధర్మపురి:



ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రూ. 1,39,20,000/- విలువ గల 120 కళ్యాణ లక్ష్మి చెక్కులను, వికలాంగులకు సంబంధించిన 50 వేల చొప్పున 81 చెక్కులను, లక్ష రూపాయల చొప్పున 5 చెక్కులను అర్హులైన లబ్ధదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటిలలో రెండు హామీలను అమలు చేయడం జరిగిందని, మరో రెండు హామీలను త్వరలోనే అమలుచేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం గురించి ఆలోచించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ, జెడ్పిటిసి అరుణ, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు



## దుకాణాల్లో మున్సిపల్ సిబ్బంది తనిఖీలు

సూర్య, కోరుట్ల టౌన్



మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు పట్టణంలో ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా దుకాణాలలో మున్సిపల్ సిబ్బంది శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ అమ్మకాలు సాగిస్తున్న దుకాణా యజమానులకు జరిమానా విధించారు. అలాగే పట్టణంలోని హెూటల్లు, బేకరీలపై పరిశుభ్రత గురించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధానికి దుకాణా దారులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## రేపు హైదరాబాద్ లో జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సమావేశం

సూర్య జగిత్యాల టౌన్

జాతీయ మానవ హక్కుల కమిషన్ జాతీయ స్థాయి సమావేశం ఈనెల3 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు అయిలేని శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ 2 వవార్షికోత్సవ వేడుకలను రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని ఉత్సాహవంతులందరు హాజరుకావాలని శ్రీనివాసరావు కోరారు. సమావేశాలకు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రయ్య అతిథిగా వస్తున్నారని ,రాష్ట్ర వ్యాప్తంగా కౌన్సిల్ సభ్యులు హాజరవ్వాలని కోరారు

## శ్రీ లోకమాత పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఆర్డీవో నర్సింహా మూర్తి దంపతులు

సూర్య జగిత్యాల అర్బన్:

స్థానిక జగిత్యాల జిల్లా కేంద్రంలో గల పురానిపేట శ్రీ లోకమాత పోచమ్మను శుక్రవారం ఆర్డిఓ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో దంపతులు శ్రీ లోకమాత పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి మహా ఆశీర్వాదాన్ని అందజేశారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు ఆర్డీవో దంపతులను శాలువాతో సత్కరించి లోకమాత పోచమ్మ తల్లి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గాజుల రాజేందర్, రేపల్లె హరికృష్ణ, రాజగోపాల చారి, జనగామ గంగారం, ములస్తం మల్లికార్జున్, అంగడి మఠం చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## రేపు గురుకుల పాఠశాలల బ్యాక్ లాగ్ సెట్ పరీక్ష

సూర్య జగిత్యాల

మహాత్మా జ్యోతి బా ఫూలే తెలంగాణ బి సి గురుకుల పాఠశాలలో 6,7,8 తరగతులు ఇంగ్లీష్ మీడియంలో మిగిలి ఉన్న బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం నిర్వహించే బ్యాక్ లాగ్ సెట్ పరీక్షను మార్చి 3 వ తేదీ ఆదివారం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు కరీంనగర్ ఆర్ సి వో ఎం గౌతం కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో కరీం నగర్ , జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లా కేంద్రాల్లో మొత్తం 29 పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యా శాఖాధికారి సహకారం తో ఏర్పాటు చేశామన్నారు. కరీంనగర్ లో 9, జగిత్యాల లో 9, పెద్దపల్లిలో 6, రాజన్న సిరిసిల్ల లో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్ష సమయం ఉ .10.00 నుండి 12 వరకు ఉంటుందని, విద్యార్థులు గంట ముందు గానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. హాల్ టికెట్,బ్లు లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్, పరీక్ష ప్యాడ్ తీసుకు రావాలని సూచించారు. పరీక్ష ఆబ్జెక్టివ్ ఓ ఎం ఆర్ పద్ధతి లో ఉంటుంది. ఇంకా హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకొనివారు https//:mjptbcwreis.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా పొందవచ్చు అని సూచించారు.

## బొంబాయి ఖారీ సెంటర్ ను ప్రారంభించిన జువ్వాడి

సూర్య -కోరుట్ల

కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామస్తుడైన సీనియర్ నాయకులు పేరుమండ్ల వెంకటేష్ బొంబాయి ఖారి సెంటర్ ను కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ జువ్వాడి నార్సింగా రావు ఝాన్సీ రోడ్లోని రాజన్న ఆసుపత్రి వద్ద శుక్రవారం ప్రారంబించారు. అనంతరం ఆయన మొదటగా ఖారి ప్యాకెట్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ నర్సింగన్నకు కృతజ్ఞతలు తెలిపి, వచ్చిన కాంగ్రెస్ నాయకులకు, మిత్రులకు సీట్లను, బొంబాయి ఖారను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెదలు సత్యనారాయణ, పెరుమండ్ల సత్యనారాయణ, కౌన్సిలర్ లు తిరుమల గంగాధర్, ఎంబేరి నాగభూషణం, నయీం, శంకర్ గౌడ్, నాగునూరి గంగాధర్, గడ్డం వెంకటేష్, పొన్నం తిరుపతి గౌడ్, చిలివేరి దశ గౌడ్, ఏల్ల మురళి, డా. ఎక్కలదేవి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా లో మరమ్మత్తుల పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ

సూర్య జగిత్యాల టౌన్



జగిత్యాల పట్టణంలోని 42 వ వార్డులో కబరస్థాన్, ఈద్గాలో మారమ్మతు పనులను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చేర్మెన్ లు గిరి నాగభూషణం, విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ మన్సూర్, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు నేహల్, ముస్లిం మైనారిటీ కమిటీ సదర్ బారి, మాజీ కౌన్సిలర్స్ మైనార్టీ నాయకులు మీర్ ఖాజీమ్ అలీ, మహిమూద్ అలీ, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సివిల్ సప్లై అధికారుల దాడులు

సూర్య మేడిపల్లి

మండలకేంద్రంలో శుక్రవారం రోజు డీ సీ ఎస్ ఓ వెంకటేశ్వర రావు ఆదేశాల మేరకు డీ టీ సీ ఎస్ ఉమాపతి, శ్రీనివాస్, వరప్రసాద్,సివిల్ సప్లై ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్ యాదవ్, మహేశ్వర్ రావు,స్వామి లు మండల కేంద్రంలో హెూటల్‌లలో దాడులు నిర్వహించగా హెూటల్‌లలో కమర్షి యల్ సిలెండర్ లకు బదులుగా డొమెస్టిక్ సిలెండర్ లను వాడుతున్న 12సిలెండర్ లను స్వాధీనం చేసుకుని హెూటల్ యజమానులపై 6a కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్‌లు తెలిపారు.

## వ్యవసాయ శాఖ కార్యక్రమాల పై సమీక్ష

సూర్య మల్లాపూర్

వ్యవసాయ శాఖలోని పలు కార్యక్రమాలపై మండల కేంద్రంలో కోరుట్ల ఏడిఏ దండ రమేష్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగ స్థితిగతులపై చర్చించారు. రైతులు పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలని, ఈకెవైసి పెండింగ్ వుంచకూడదన్నారు. పీఎం కిసాన్, ఎరువుల లభ్యత, పంట పొలాల్లో వచ్చే చీడపీడల యాజమాన్యం గురించి వివరించారు. వ్యవసాయరంగ అభివృద్ధికై రైతులకు సలహాలు సూచనలు అందించాలని స్థానిక ఫర్టిలైజర్లపై నిఘా వుంచాలని మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య ను సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు రమేష్ రెడ్డి, గంగారాం పాల్గొన్నారు.



# ప్రణాళిక బద్ధంగా గ్రామాల అభివృద్ధి

**- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన చిన్న రాతుపల్లి మాజీ సర్పంచ్. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రణాళిక బద్ధంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని,అభివృద్ధి, సంక్షేమంలో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతానని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్నరాతు పల్లి, మొట్లపల్లి, కిష్టంపేట్, మీర్జంపేట్, తారుపల్లి గ్రామాల్లో ఒక్కొక్క గ్రామంలో రూ 5 ఐదు లక్షల నిధులతోలో నిర్మాణం చేసిన పలు సీసీ రోడ్లను, తారుపల్లిలో రూ 10 లక్షల నిధులతో నిర్మాణం చేసే యాదవ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామాల్లో మౌనిక వసతులు కల్పించినప్పుడు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి ఎన్నడు లేనంతగా కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఆరోగ్యారంటీల అమలులో ఇప్పటికే రెండు గ్యారంటీలు అమలు చేశామని మరో రెండు గ్యారెంటీల అమలుకు మొన్ననే శ్రీకారం చుట్టామన్నారు. విడతల వారిగా ఆరోగ్యానికి తప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని గ్రామల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. తన ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేసి అధిక మెజార్టీ అందించిన గ్రామస్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయరమణారావును నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. చిన్న రాతుపల్లి మాజీ సర్పంచ్ దాసరి నవలోక నాయకులు దాసరి నరేందర్, లక్ష్మణ్ తదితరులు ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, ఓరుగంటి కొమురయ్య గౌడ్, రావి సదానందం, బంగారు రమేష్, తులా మనోహర్ రావు, దాసరి నవలోక, ఎండి సజ్జు, మాదాసు సతీష్, రామిడి తిరుపతిరెడ్డి, పోచాల సదానందం, పనాస మల్లయ్య,ఎండి కలిముద్దీన్, గోనె శ్యామ్, మొగిలి సదానందం, గీసరాజు,మేడి అశోక్ గౌడ్,రానవేన క్రాంతి, దాసరి నరేందర్, సంగని నారాయణ, సబ్బని రాజమల్లు,గాజుల మోహన్,సునీల్ రావు, మహిళలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





## డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా సబ్బు సతీష్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్య క్షులుగా మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన సబ్బు సతీష్ నియామక మయ్యారు. ఆర్కె గార్డెన్ ఫంక్షన్ లో సమావేశంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి దాసరి రాజేశం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా నియామ కం పట్ల సతీష్ రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు.

## సింగరేణిలో ఇద్దరు అధికారులకు జీఎంలుగా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఇద్దరు అధికారులకు జీ.ఎం లుగా పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం శు క్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో డైరెక్టర్(ఆపరేషన్) వద్ద ఉన్న ఏజీఎం డీ.లలిత్ కుమార్ కు బిజినెస్ డెవలప్మెంట్, ఏజీఎం సుశాంత్ సాహు కు జీఎంలు గా పదోన్నతులు కలిపించి అక్కడే పోస్టింగ్ ఇచ్చారు.

## భూ ఆక్రమణకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య పెద్దపల్లి**



తమ భూమిని ఆక్రమించిన ఆక్రమణ దారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పెద్దపల్లి పట్టణం మొఘల్ పుర కు చెందిన ఎండీ అజారోద్దీన్ అధికారులను కోరాడు. సర్వే నెంబర్ 898, 898/3,898/4లో తనకు గల 2-0 2 ఎకరాల భూమిని పట్టణానికి చెందిన కొంతమంది ఆక్రమించడానికి యత్నిస్తున్నారని పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు అజారోద్దీన్ తెలిపాడు. తనకు అనుకూలంగా కోర్టు నుండి ఆదేశాలు ఉన్నాయని, అయినా సదరు వ్యక్తులు తన భూమిని కబ్జాకు యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఆ భూమి తనదేనని బోర్డు ఏర్పాటు చేశాడు. మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ కబ్జాకు యత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కుటుంబ సభ్యులతో కలసి అధికారులను వేడుకున్నాడు.

## ప్రభుత్వ కార్యక్రమంలో ప్రైవేట్ వ్యక్తులు

**- నిధులు సింగరేణివి, నిర్వహణ కేవీకేది**
**- ప్రోటోకాల్ ను ఉల్లంఘించిన అధికారులు**

**సూర్య, సెంటినరీకాలనీ**



ప్రభుత్వ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘించి ప్రైవేట్ వ్యక్తులను వేదిక పైన కూర్చోబెట్టిన సంఘటన శుక్రవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ లో చోటు చేసుకుంది. సింగరేణి సీఎస్సార్ నిధులతో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని రత్నాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేశారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులను, సింగరేణి అధికారులను పిలవాల్సిన కేవీకే అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి ప్రోటోకాల్ ఉల్లంఘించి కాంగ్రెస్ నాయకులను వేదికపై కూర్చోబెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పుడే అధికార దుర్వినియోగం ప్రారంభమవగా ప్రోటోకాల్ ఉల్లంఘన పట్ల కేవీకే అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు బీఆరెస్ నాయకులు పేర్కొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్య జూలపల్లి**



జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసే కార్యక్రమం శుక్రవారం అబ్బాపూర్ గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు దండే వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అబ్బాపూర్ గ్రామంలో 243 తెల్లజాతి, 233 నల్లజాతి పశువులకు టీకాలు వేశామని ఈ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 30 వరకు నిర్వహిస్తామని పశు వైద్యాధికారి అజారోద్దీన్ తెలిపారు. మండలంలో తెల్ల జాతి పశువులు 3579, నల్ల జాతి పశువులు 3893లకు గాలికుంటు టీకాలు వేయనున్నారు.గాలికుంటు వ్యాధి సోకినప్పుడు తీవ్రమైన జ్వరంతో పాటు నీరసం ఉండటం,కొద్దిపాటి ఎండకు కూడ రొప్పడం, చూడి పశు వులు ఈడుసుకపోవడం, ఎద్దుల్లో బలం సన్నగిల్లడం జరుగుతుంది. దీంతో పాల ఉత్పత్తితో పాటు పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం వల్ల రైతులకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుంది. పాలుతాగే దూడలలో మరణాలు ఎక్కువగా ఉంటాయి.ముందస్తుగా టీకాలు వేయించడం వల్ల దూడల్లో మరణాలు తగ్గించడంతో పాటు ఆరోగ్యంగా పెరగడానికి అవకాశం ఏర్పడుతుందని 3 నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకా వేయించాలని పశు వైద్యాధికారి అజారోద్దీన్ సూచించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర మోహన్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.




## ఐజీ హోదాలో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు శుక్రవారం ఐజీ బాధ్యతలు స్వీకరించారు. గత నెల 14న డీఐజీ హోదాలో రామగుండం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు ఇటీవల ఐజీగా పదోన్నతి పొందిన పొందిన విషయం తెలిసిందే. అయితే ఐజీ హోదాలో రామగుండం పోలీస్ కమిషనర్‌గా యధావిధిగా విధులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ఐజీ హోదాలో శ్రీనివాసులు కమిషనర్ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సీపీ రామగుండం పోలీస్ కమిషనరేట్ లో సాయుధ పోలీసుల గౌరవాన్ని స్వీకరించి తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తూ ముఖ్యమైన ఫైళ్లపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఐజీ కి పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, సిసిఎస్ వెంకటస్వామి, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు తో పాటు పలువురు ఇన్స్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సబ్-ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## కే.వి.కే కు శ్రీపాద రావు పేరు పెట్టాలి

**సూర్య, సెంటినరీ కాలనీ 05 :**



రామగిరి మండలం రత్నాపూర్ పరిధిలోని రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) కు శ్రీపాదరావు పేరు నామకరణం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఖండే పోషం కోరారు. ఈ మేరకు శుక్రవారం రత్నాపూర్‌కు వచ్చిన హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ బోగే నీరజ కు ఆయన వినతిపత్రం అందించారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంతో మంచి పేరు తెచ్చుకున్నాడని,ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. ఆయన సేవలను గుర్తించి పేరు మార్చాలని ఆయన కోరారు.

## ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ జిఎం నరేంద్ర సుధాకర రావు ఆదేశాల మేరకు ఆర్జీ-3 & ఏపీఏ డివిజన్‌లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కొరకు శుక్రవారము నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 207 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 127 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 37 మంది ఉద్యోగులు హాజరై , 33 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఆర్జీ-3 ఎస్వోటు జిఎం సి.హెచ్. వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైపిఎంలు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రరెడ్డి , ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తో పాటు క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-1 ఏరియాలో లో ఆశాజనకంగా బొగ్గు ఉత్పత్తి

## -సింగరేణి కాలనీలకు త్వరలో రక్షిత మంచినీరు - ఏరియా జిఎం చింతల శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:**
సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 లో గత మాసంలో బొగ్గు ఉత్పత్తి ఆశాజనకంగా ఉందని ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఫిబ్రవరి మాసంలో ఏరియా స్థాయిలో జరిగిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు సంబంధించిన వివరాలతో కూడిన ప్రకటనను జిఎం విడుదల చేశారు. ఫిబ్రవరి మాసంలో 3,36,400 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 4,32,519 టన్నులతో 129 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్జీ-1 ఏరియా 43,80,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందని, లక్ష్యసాధనకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉపాది కల్పినలో భాగంగా తిలక్ నగర్ డౌన్ లో ఉన్న సింగరేణి స్కూల్ పాత భవనాన్ని ఆధునికరించి స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించుకోవడం జరుగుతు ందని జిఎం తెలిపారు. దీంతో గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు చక్కటి అవకాశం దొరుకు తుందని పేర్కొన్నారు.



ఆర్జీ-1 ఏరియాలో ఇప్పటి వరకు 1630 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ కాగా 1406 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని, అదే విధంగా 128 మందికి రూ.25 లక్షల చొప్పున ఒకేసారి అట్టి మొత్తాన్ని చెల్లించడం జరిగిందని తెలిపారు. 13 మందికి ఎంఎంసి ద్వారా నెలకు రూ.26 వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి వరకు తన ఏరియాలో మొత్తం 1547 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జిఎం శ్రీనివాస్ చెప్పారు. సి.పి.ఆర్.ఏం.ఎస్ ద్వారా ఇప్పటి వరకు 5505 మంది పదవి విరమణ పొందిన కార్మికులకు మెడికల్ కార్డ్ లను అందించడం జరిగిందని వీటిలో 4582 మంది తమ కార్డులను రెన్యూవల్ చేసుకున్నారని, 923 మంది ఇంకా రెన్యూవల్ చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. త్వరలోనే సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబాలు నివసించే కాలనీలకు శాశ్వత త్రాగు నీరు అందించడంలో భాగంగా ర్యాపిడ్ గ్రావిటి ఫిల్టర్ నిర్మాణం కోసం భూమి పూజ చేసుకోవడం జరుగుతుందని, దీంతో సింగరేణి కాలనీ లకు రక్షిత మంచి నీరు అందుతుందని తెలిపారు. తమ ఏరియా పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న మురుగునీటి శుద్ధి కర్మాగారం (ఎస్.టి.పి) త్వరలో అందుబాటులోకి రావడం జరుగుతుందని, ఇక్కడ 17 ఎంఎల్‌డీల మురుగు నీటిని శుద్ధి చేసి వివిధ అవసరాలకు వినియో గించుకోవడం జరుగుతుందని జిఎం తెలిపారు. ఉద్యోగులు రక్షణతో విధులు నిర్వహిస్తూ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని జీఎం శ్రీనివాస్ కోరారు.



## ఆపదమిత్ర వాలంటీర్ల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయండి

### - మార్చి 3లోగా లిస్టు రెడీ చేయండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, అనుకోకుండా ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను కాపాడేందుకు ఉపయోగపడే ఆపదమిత్ర వాలంటీర్ల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆపదమిత్ర వాలంటీర్ల ఎంపిక ప్రక్రియ పై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాలంటీర్ల ఎంపికపై అన్ని శాఖల అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 300 మంది ఆపదమిత్ర వాలంటీర్లను ఎంపిక చేయను న్నామని తెలిపారు. ఎన్ఎస్ఎస్ , ఎన్సీసీ విద్యార్థులు, నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధులు, గజ ఈతగాళ్లు, క్రీడాకారులు, జిపి వర్కర్లు, స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ టీచర్లకు వాలంటీర్ల ఎంపిక సందర్భంగా ప్రాధాన్యం కల్పించాలని పేర్కొన్నారు. అలాగే మిగతా వారిని డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీ నుంచి ఎంపిక చేయాలని చెప్పారు. మార్చి మూడో తేదీలోగా ఎంపిక చేసిన వాలంటీర్ల లిస్ట్ తయారుచేసి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వాలంటీర్లకు 12 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని పేర్కొన్నారు. ఆపద సమయంలో బాధితులను రక్షించే అంశంపై శిక్షణ ఇస్తారని తెలిపారు. అధికారులందరూ దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ ఏ ఆపద వచ్చినా వాలంటీర్స్ సేవలు అందిస్తారని చెప్పారు. డిఆర్ఓ పవన్ కుమార్ వాలంటీర్ల ఎంపిక, శిక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, మెప్మా పీడీ రవీందర్, స్పోర్ట్స్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు, ఫైర్ ఆఫీసర్ వెంకన్న, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ ఎన్సీసీ ఆఫీసర్ రాజు, ఎన్సీసీ 9 బెటాలియన్ సుబేదార్ ద్రోవ్, కలెక్టరేట్ ఈ సూపరింటెంట్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్నేహిత అవగాహన కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్నేహిత అవగాహన కార్యక్రమం శుక్రవారం మన్నెం పల్లి, మొగిలిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ ఫుడ్ మహిళా సాధికారత బాల్య వివాహాల గురించి హెల్ప్ లైన్1098 గురించి సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి తెలియజేశారు. పిల్లలు సోషల్ మీడియా వల్ల ఎలా మోస పోతు న్నారు, ఇతర చెడు అలవాట్లకు ఎలా గురి అవుతున్నారు అనే విషయాల గురించి మండలాధికారులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్ర మానికి మోహన్ రావు, నరసింహారెడ్డి, మెడికల్ ఆఫీసర్ పుల్లారావు ,ఏసిడిపిఓ అరవింద, సఖి కౌన్సిలర్ పద్మావతి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎం లు ,అంగన్వాడి టీచర్ లు, ఆశాలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమానికి సర్వం సిద్ధం

**సూర్య, జమ్మికుంట రూరల్**



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల పరిధిలో పిల్లల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా మార్చి 3వ తేదీ ఆదివారం నుండి మూడు రోజుల పాటు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు పర్యవేక్షణలో జమ్మికుంట మున్సిపల్ మండల పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 40 పల్స్ పోలియో బూతులను, 4 రూట్ సూపర్ వైజర్, 1 మొబైల్ టీం ను ఏర్పాటు చేసి 0 నుండి 5 సంవత్సరాల వయసులోపు 5048 మంది పిల్లలకు మార్చి 3 తేదీ ఆదివారం రోజున పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, మార్చి 4, 5వ తేదీలలో పోలియో చుక్కలు వేసుకోలేని పిల్లలకు ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, రైల్వే స్టేషన్, బస్టాండ్ కూడళ్లలో మార్చి 3 ఆదివారం నుండి మూడు రోజుల పాటు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని, పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సూపర్ వైజర్లు స్వరూప, రత్నకుమారి, అరుణ, సదానందం తదితరులు పాల్గొన్నారు.



## మృతులకు నివాళులు

**సూర్య, హుజురాబాద్**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మృతి చెందిన వారికి శుక్రవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా మాదిగలు పోరాటం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు మారేపల్లి శ్రీనివాస్, తునికి వసంత్, దేవునూరి రవీందర్, ఉద్యోగ సంఘ నాయకులు బొరగాల సారయ్య, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల ప్రభాకర్, బొరగాల రాజయ్య, తిప్పారపు భువన చంద్ర, బొల్లంపల్లి షద్రక్, దేవేందర్, సమ్మయ్య, తూర్పాటి రాజు, మిడిదొడ్డి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆస్థి పన్ను బకాయిల పై 90 శాతం వడ్డీ రాయితీ

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో 2022-23 సంవత్సరం ఆస్థి పన్ను బకాయిలు చెల్లించే వారికి 90 శాతం వడ్డీ రాయితీ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. కేవలం 10 శాతం వడ్డీ తో పన్ను బకాయిలు చెల్లించవచ్చని మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు. ఈ అవకాశం పూర్తి పన్ను చెల్లించే వారికీ మాత్రమే అని, సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నగరంలో పాగింగ్ చేసి దోమల బెడదను నియంత్రించండి

### - సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నగరంలోని అన్ని వాడల్లో పాగింగ్ చేసి ప్రజలను రక్షిం చాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు కార్పొ ంషన్ అధికారులను శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నగరంలోని అన్ని వాడల్లో దోమల నియంత్రణ మందు స్ప్రే చేయక పోవడం వల్ల ప్రజలు దోమల బెడదతో నరకం చూస్తున్నారని, సాయంత్రం అయిం దంటే దోమలు ఎక్కువై ఇండ్లలోకి వస్తున్నాయని, దీనిపై కార్పొరేషన్ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేయాలని,దోమల నియంత్రణకు పాగింగ్ చేయడంతో పాటు అన్ని వాడల్లో పరిశుభ్రత పై దృష్టి సారించాలని అన్నారు. కొన్ని వాడల్లో పరిసరాలు బాగలేకపోవడం చెత్త చెదారం పేరుక పోవడంతో ఖాళీగా ఉన్న ఇంటి స్థలాల్లో మురుగు నీరు నిలిచి ఉండడం వల్ల దోమల పునరావాస కేంద్రంగా మారాయని దోమలు ఎక్కువ కావడం వల్ల ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సిసి రోడ్డు, డ్రైనేజీ సమస్యపై కలెక్టర్ కు వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని 58వ డివిజన్ జ్యోతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ వద్ద చేపట్టిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను సత్వరం పూర్తి చేయాలని ఆ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పి ంచారు. గత నాలుగు నెలల క్రితం సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం కోసం సీఎం అస్సూరెన్స్ ఫండ్ కింద పనులు ప్రారంభించిన నేటికీ ఆ పనులు కావడం లేదని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ కోసం నివాస గృహాల ముందున్న రాంపులను తొలగించడంతో గృహ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. లోగడ మున్సిపల్ మీటింగ్లలో కూడా సమస్యను వివరించిన నేటికీ సమస్యను పరిష్కరించలేదన్నారు. తక్షణం సిసి రోడ్డు డ్రైనేజీ పనులను చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ ను కార్పొరేటర్ రాపర్తి విజయ ఈ సందర్భంగా కోరారు.



## హైమాస్ట్ లైట్స్ పనులకు భూమి పూజ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సూడా నిధులు ఆరు లక్షల రూపాయలతో ఎలగందల్ గ్రామానికి మంజూరైన హైమాస్ట్ లైట్స్ పనులకు శుక్రవారం ఎల్లమ్మగుడి ముందు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంద రమేష్ గౌడ్ తో పాటు గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు ఆరె పర్శరాం, బుర్ర లక్ష్మణ్, ఆరె మల్లేశం, దూస ఆంజనేయులు, బుర్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దపల్లిలో కలకలం...

## ఓ ఇంట్లో చొరబడిన శ్వేత నాగు

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం రాత్రి ఓ ఇంట్లో నాగుపాము చొరబడటం కలకలం సృష్టించింది. పట్టణంలోని లక్ష్మీ నగర్ లో నివాసముండే కొమిరిశెట్టి మల్లేశం ఇంట్లో శ్వేత నాగుదూరగా ఇంట్లో వాళ్ళు భయంతో బయటకు పరుగులు పెట్టారు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు స్నేక్ క్యాచర్ కు సమాచారం ఇవ్వగా చందపల్లి కి చెందిన స్నేక్ క్యాచర్ ఓడ్నాల రమేష్ సుమారు 5 అడుగుల శ్వేతనాగును చాకచక్యంగా పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేశాడు. దీంతో బస్తీ వాసులంతా ఊపిరి పీల్చుకున్నారు. సమయానికి వచ్చి విష స్వర్పాన్ని పట్టుకున్న రమేష్ ను పలువురు అభినందించారు. అటవీ ప్రాంతంలో ఉండే విషసర్పాలు జనవాసంలోకి చేరి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**సూర్య వేములవాడ**

నేరాల నియంత్రణ పెండింగ్ కేసుల చేదనలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శుక్రవారం వేముల వాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, పోలీస్ అధికారులు, దాతలు, ప్రజా ప్రతినిధులతో కలసి ప్రారంభించారు. అంతకు ముందు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా నిర్మించిన గదులు,నాంపెల్లి గుట్ట మీద ఏర్పాటు చేసిన కమ్యూనికేషన్ రిపిటర్ ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు, పరిపాలనా సౌలభ్యాన్ని పెంచుకునేందుకు వేములవాడ టౌన్



పోలీస్ స్టేషన్ కి అనుబంధంగా నిర్మించిన గదులను మరియు మారుమూల ప్రాంతాలకు కమ్యూనికేషన్ సేవలు అందించడానికి నాంపెల్లి గుట్ట మీద ఏర్పాటు చేసిన రిపిటర్ ను ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నాంపెల్లి గుట్ట మీద ఉన్న శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో విప్లవాత్మకంగా మార్పులు రావడం జరిగిందని జిల్లాలో మారుమూల ప్రాంతాలకు పోలీస్ కమ్యూనికేషన్ సేవలు నిరంతరం అందించడానికి నాంపెల్లి గుట్ట మీద కమ్యూనికేషన్ రిపిటర్ ఏర్పాటు చేశారు. పోలీస్ సిబ్బంది జిల్లాలో ఈ ప్రాంతంలో ఉన్న ఎలాంటి అవాంతరాలు లేకుండా కమ్యూనికేషన్ సెట్ ద్వారా ఎక్కడి నుండి ఆయన మాట్లాడవచ్చు అని జిల్లా ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు కరుణాకర్, శ్రీనివాస్, కమ్యూనికేషన్ సి.ఐ శ్రీలత పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.






## నేడు కేంద్ర మంత్రి పర్యటన

**సూర్య వేములవాడ**

కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ శనివారం వేములవాడలో పర్యటించనున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ దేశ వ్యాప్తంగా చేపట్టిన విజయ సంకల్ప సభ తెలంగాణలో క్లస్టర్ వారీగా కొనసాగుతుం దన్నారు. శ్రీ రాజ రాజేశ్వర క్లస్టర్ విజయ సంకల్ప యాత్ర రేపు వేములవాడ లో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ హాజరవుతున్నారని అన్నారు. విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ

**సూర్య తంగళ్ళపల్లి**



అనారోగ్యంతో మృతిచెందిన తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన వెంగల లక్ష్మి.మృతురాలికి ఎవ్వరు లేకపోవడంతో ఓ చెట్టు కింద ఉంచిన దహన సంస్కారాలు జరిపించ డానికి దాతల సహాయం కోసం ఎదు రు చూసిన గ్రామస్థులు. విషయం తెలుసుకొని మృతదేహం ఉంచిన స్థలానికి వెళ్ళి వారి బంధువులతో మాట్లాడిన తంగళ్ళపల్లి ఎస్ ఐ. సుధాకర్. దహన సంస్కారాలకు రూ. 5000 అందజేసి,దహన సంస్కారాలకు అవస రమైన కార్యక్రమాలను నిర్వహించడానికి ఆర్థిక సహాయం అందజే స్తనని బరోసా కల్పించిన ఎస్ఐ.సుధాకర్. వృద్ధురాలి దహన సంస్కా రాలు ఘనంగా నిర్వహించాలని,అన్ని రకాల అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎస్ఐ సుధాకర్.

## పలు గ్రామాల్లో సిసి రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..

**సూర్య బోయినపల్లి**

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం బోయినపల్లి మండలంలోని తడగొండ , బోయినపల్లి , బూరుగుపల్లి , కోరెం, గుండన్నపల్లి , స్తంభంపల్లి గ్రామంలో ఈజీఎస్ సీసీ రోడ్ల భూమి పూజక చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్లో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందేలా ప్రభుత్వం ఏర్పడగానే అభయ హస్తం లో భాగంగా ప్రజా పాలన కార్యక్రమం మొదలుపెట్టారని. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ప్రతి కుటుంబానికి మేలు చేకూరుతుందని ముఖ్యంగా మోడల్ స్కూల్ లోని సమస్యలు మా దృష్టికి తీసుకువచ్చారని ప్రతి ఒక్క సమస్యను తీరుస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పరీక్ష కేంద్రానికి డెస్క్ బెంచీల కై రూ.10 వేలు వితరణ

### - ఔనత్యం చాటుకున్న మాజీ సర్పంచ్ జీతెందర్ గౌడ్

**సూర్య. ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ మీడియట్ విధ్యార్థుల పరీక్ష కేంద్రానికి మండలం లోని పెద్దలింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్ రూ.డెస్క్ బెంచిల కోసం రూ.10 వేలను వితరణ గా శుక్రవారం అందజేశారు. మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ గ్రామ అభివృద్ధితో పాటుగా, మండలంలో పలు సమాజసేవ కార్యక్రమాల్లో ముందు భాగంలో వుంటూ, మరో సారి తన ఔనత్యం చాటుకున్నాడు. ఇంటర్ పరీక్షలు కొనసాగగా విద్యార్థులు పరీక్షలు రాసేందుకు డెస్క్ బెంచిలను కళశాల ప్రిన్సిపాల్, అధ్యపాక బృదం కొంత నగదును సమాకూర్చుకొని బెంచిలను కొనుగోలు చేశారు. అప్పటికి మరి కొంత అమౌంట్ అవసర పడడంతో కళాశాల అధ్యపకులు మాజీ సర్పంచ్ ను సంప్రదించారు. విద్యార్థుల కోసం స్వంత మండల కళశాల కోసం రూ.10వేల ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు లక్ష్యాన్ని ఎంతుకుని చదివాలని, పరీక్షలో మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు,మాజీ ఉపసర్పంచ్ కుమార్, సీనీయర్ నాయకుడు బాగయ్య, అధ్యాపకులు మల్లారెడ్డి , లైబ్రేరియన్ కిరణ్ కుమార్, లింగమూర్తి, యాదగిరి, లక్ష్మన్, కుమారస్వామి, జీవన్ బాబు, కిషోర్, శంకరయ్య, ప్రభకర్, దేవరాజు, శ్రీనివాస్, ప్రసన్న కుమారీ, ఖాజ, షాయిన సుల్తాన , సత్యలక్ష్మీలు పాల్గొన్నారు.

## వరి పంటలో చీడపీడలపై అవగహన

**సూర్య.ఇల్లంతకుంట**

వరిలో చీడపీడల యాజమాన్యం, రసాయన ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.శుక్రవారం మండలంలోని గాలిపల్లి"రైతువేదిక"లో క్లస్టర్ పరిధి లోగల రైతులకు అవగాహన కార్యకమానికి కరీంనగర్ రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి మమత హాజరై మాట్లాడుతూ వరిలో మొగి పురుగు నివారణకు కార్టప్ హైడ్రాక్లోరైడ్ 2గ్రా/లీటర్ లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మి.లి/ లీటర్ పిచికారీ చేసుకోవాలన్నారు. మోతాదు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల తెగుళ్ళ ఉధృతి పెరగటం తో పాటు జింక్ లోపం వచ్చే అవకాశం వుందన్నారు. జింక్ లోప నివారణకు జింక్ సల్ఫేట్ 2 గ్రా./లీటర్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి సురేష్ మాట్లాడుతూ చౌడు నేలలో జిప్సం యొక్క ప్రాధాన్యత,ప్రస్తుత వాతవరణ పరిస్థితుల దృష్ట్యా అగ్గి తెగులు సోకే అవకాశం వుందని అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6గ్రా/ లీటర్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏఇఓ జ్యోతి,రైతులు పాల్గొన్నారు.





## ఓట్ల రాజకీయం కోసమే బిఆర్ఎస్ మేడిగడ్డ యాత్ర

### - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల రాజకీయం కోసమే బిఆర్ఎస్ నాయకులు మేడిగడ్డ బ్యారేజ్ యాత్రకు వెళ్లారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మాట్లాడుతూ కాళేశ్వరం పర్యటకు వెళ్లిన కేటీఆర్ కు ప్రకృతి కూడా సహకరించలేదని, వారు వెళ్తున్న బస్ కూడా పంచర్ అయ్యిందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో కాలేశ్వరం ప్రాజెక్టు పై శ్వేత పత్రం విడుదల చేసినప్పుడు కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా దాక్కున్నాడని, ఇప్పుడు ఏం చెబుదామని మేడిగడ్డ యాత్ర చేపట్టారని ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై దోచుకున్నది, దాచుకున్నది ప్రజలకు చూపెట్టడానికి కేటీఆర్ వెళ్తున్నాడా అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టోద్దు అని ఇంజనీర్స్ చెప్పినా వినకుండా ఏక పక్షంగా ప్రాజెక్ట్ కట్టి ప్రజల సొమ్ము నీళ్ళ పాలు చేశాడని కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. మేడి గడ్డకు సీఎం రేవంత్ రెడ్డి వెళితే బొందల గడ్డకు వెళ్లి ఎం చేస్తారు అని అన్న కెసిఆర్, ఇవ్వాళ బిఆర్ఎస్ నాయకులు, కేటీఆర్ ఏం చేయడానికి మేడిగడ్డకు వెళ్లారో చెప్పాలని ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టులో సిరిసిల్ల నియోజకవర్గానికి ప్రయోజనం చేకూర్చే 10,11,12 ప్యాకేజీలు పూర్తి చేయకుండా సిద్దిపేటకు మాత్రం నీళు తరలించుకుపోయారని విమర్శించారు. బంగారు తెలంగాణ అంటూ సిరిసిల్ల నేతన్నలను, రైతన్నలను ముంచింది నువ్వు కాదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. పద్మశాలి నేతన్నలకు బిల్లులు బకాయిలు పెట్టి వారిని ఇబ్బందులకు గురిచేసింది కేటీఆర్ అని విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీనీ ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్న మహేందర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు వేల్మూల స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్,మ్యాన ప్రసాద్, కోడం అమర్, అడ్డగట్ల శంకర్,అన్నల్దాస్ భాను తదితరులు పాల్గొన్నారు.

## బోర్ బావి నిర్మాణానికి భూమి పూజ

**సూర్య చందుర్తి**



గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చందుర్తి జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు చందుర్తి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆవరణంలో జిల్లా పరిషత్ నిధుల నుండి 1,50,000 రూపాయలతో బోరు మోటర్కు శుక్రవారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసకారంతో నిధులు మంజూరు చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా జెడ్పిటిసి తో పాటు పలువురిని ముదిరాజ్ సంఘ సభ్యులు శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు పులి సత్యం గౌడ్ దూది శ్రీనివాసరెడ్డి గోట్టే ప్రభాకర్ ఇందూరి మధు దారం హనుమంత రెడ్డి ఉలిసే గిరిప్రసాద్ జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ పిట్టల బాబు ముదిరాజ్ సంఘం మండల తుపాకుల రవి సభ్యులు జంగిలి సురేష్, మామిడి రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# లేటు వయస్సులో... హాటు వంటలు

- వారంకో వెరైటీతో అదరగొడుతున్న బామ్మ - విలేజ్ దాది యూట్యూబ్ ఛానెల్‌తో ఫేమస్ - 83 ఏళ్ల బామ్మ కుకింగ్ "షో"

**సూర్య, కోరుట్ల టౌన్**

**లేత కోడిముక్కలకు మసాలాపెట్టిందంటే .. ఘుమఘుమలాడే చికెన్ సిద్ధమవుతుంది.. మంచి మటన్ అయినా కిరాక్ ఫిష్ అయినా.. మజాగా ఉండే వెజ్ అయినా ఆమె చేయి వేసిందంటే రుచి తన్నుకుంటూ రావాల్సిందే.. అయితే ఇవన్నీ చేసేది ప్రొఫెషనల్ చెఫ్ కాదు.. ఫేమస్ సెలబ్రిటీ కూడా కాదు.. బాగా చేయిదిరిగిన 83 ఏళ్ల బామ్మ.. ఇందేటని నోరెళ్లబెడుతున్నారా.. ఆగండి క్షణాల్లో నోరూరే వంట సిద్ధం చేస్తుంది ఓల్డ్ ఏజ్ గోల్డ్ లేడీ.. వివరాల్లోకి వెళితే..**





కోరుట్ల పట్టణానికి చెందిన పాతర్ల నర్సమ్మ నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది. మనసుకు నచ్చిన పని చేయడానికి వయస్సు అడ్డు కాదని నిరూపిస్తుంది. లేటు వయస్సులోనూ హాటు వంటలతో అదరగొడుతూ అందరికీ వంటల తయారీలో మార్గదర్శనం చేస్తుంది. తన పాకశాస్త్ర ప్రావీణ్యానికి ఆధునికతను జోడిస్తూ యూట్యూబ్‌లో అదరగొడుతుంది.

**వారంకో వెరైటీతో అదరగొడుతోంది...**



పాతర్ల నర్సమ్మ ప్రతి వారం షో షూట్ చేస్తుంది. తన యూట్యూబ్ ఛానెల్ కోసం వారానికో రోజు ఒక్కో వంటతో ప్రేక్షకుల ముందుకు వస్తుంది. మామిడి తోటలో కూర్చుని మజా మజా వంటకాలను వండుతూ అందరికీ తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నది. మంచి మంచి వంటకాలను మరింత రుచికరం చేసే చిట్కాలను వివరిస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నది. ప్రతి వారం ఒక అద్భుతమైన వెరైటీ వంటకం వండుతూ ఆహా అనిపిస్తునది.

**విలేజ్ దాదిగా ఫేమస్...**

తనకున్న నైపుణ్యానికి తన వారి సహకారంతో ఆధునికతను జోడించినది. తమ మామిడితోటలో కూర్చుని చేసే వంటలను చక్కగా రికార్డ్ చేస్తూ విలేజ్ దాది పేరుతో ఓపెన్ చేసిన యూట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ చేస్తూ అందరి మన్ననలు అందుకుంటోంది. తన ఛానెల్ ద్వారా భావి తరానికి నాటి వంటకాల గొప్పతనాన్ని, తయారీ పద్ధతులను వివరిస్తూ స్ఫూర్తిగా నిలుస్తునది.

**83 ఏళ్ల వయస్సులోనూ యువతకు ధీటుగా..**

83 ఏళ్ల వయస్సులో నర్సమ్మ చేస్తున్న ఈ అద్భుతాలు ప్రేక్షకులను ఔరా అనిపిస్తున్నాయి. యువతకు ధీటుగా యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తూ, తనలో ఉన్న నైపుణ్యాన్ని పది మందికీ పంచుతున్నది. వయస్సులో ఉండీ కాలాన్ని వృథా చేస్తున్న ఎందరో యువత ఈ వృద్ధురాలి ఘనత నుండి ప్రేరణ పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తనకు ఇష్టమైన పనిని ఇంతలా ప్రేమిస్తూ ఈ వయస్సులో కూడా తన పాక శాస్త్ర నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న నర్సమ్మ ప్రయత్నానికి వయస్సు ఏమాత్రం అడ్డురాలేదు.. నర్సమ్మ ప్రయత్నం నిజంగా అభినందనీయం.. భేష్ నర్సమ్మా...

# అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



రాష్ట్రంలో అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని 14 కుల సంఘ భవన నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఎమ్మెల్యేగా గెలిచి మొట్టమొదటిసారి కుల సంఘాల్లోకి వచ్చినందుకు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు. మహాలక్ష్మి వీధిలోని శాలివాహన సంఘం, శ్రీ మహాలక్ష్మి ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పలు కుల సంఘ భవనాల నిర్మాణానికి నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అన్నారు. మీరు నన్ను ఎమ్మెల్యేగా ప్రభుత్వ పెద్దలు నాకు ప్రభుత్వ విప్ గా అవకాశం కల్పించారని అన్నారు. ఎమ్మెల్యే పదవిని వేములవాడ నియోజకవర్గ ప్రజలకు అంకితం చేశానన్నారు.

# కొనసాగుతున్న జాతర ఏర్పాట్లు







**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 7 నుంచి 9 వరకు 3 రోజుల పాటు నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. గుడి చెరువు మైదానంలో వేగవంతంగా పనులు చేపడుతున్నారు. ప్రతి 100 మీటర్లకు త్రాగునీటి సౌకర్యం కొరకు నీళ్ల కుళాయిలు ఏర్పాటు.భక్తుల కోసం అవసరమైన మేర సహాయ కేంద్రాలు ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్లు, పార్కింగ్ సెక్టార్లు ఏర్పాట్లు, విద్యుత్ దీపాలు ఏర్పాట్లు శివర్చన వేదిక ఏర్పాట్లుచేస్తున్నారు.

# నూతన మీసేవ కేంద్రాల ఏర్పాటుకు ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ షేక్ యస్మిన్ భాష**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో నూతనంగా మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు అర్హులైన ఆశక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్ల కలెక్టర్ షేక్ యాశ్మిన్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 14 మండలాల పరిధిలో 20 కొత్త మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భీమారం మండలం వెంకట్రావ్ పేట, బుగ్గారం మండలం గోపులాపూర్ , ధర్మపురి మండలం రాయపట్నం, జైన , ఎండపల్లీ మండలం గుల్లకోట, గొల్లపల్లి మండలం తిర్మలాపురం (M), ఇబ్రహీంపట్నం మండలం వేముల కుర్తి, ఎర్దండి, జగిత్యాల గ్రామీణ మండలం అంతర్గామ, కథలాపూర్ మండలం ఇప్పపల్లి, కొడిమ్యాల మండలం నమిలికొండ, కోరుట్ల మండలం వెంకటాపూర్ X రోడ్, అంబేద్కర్ నగర్ (కోరుట్ల), మల్లాపూర్ మండలం రేగుంట, మొగిలిపేట, రాఘవపేట్, మేడిపెల్లి మండలం వల్లంపల్లి, మెట్ పెల్లి మండలం చౌలమద్ది, మెట్ల చిట్టపూర్ పెగడపెల్లి మండలం మద్దులపల్లి X రోడ్ లలో ఒకొక్కటి చొప్పున మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆశక్తి, అర్హత గల అభ్యర్థులు మార్చి 7 వ తేదిలోగా సంబంధిత తహసిల్దారు కార్యాలయాలలో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. జిల్లా అధికారిక వెబ్ సైట్ https://www.jagtial.telangana.gov.in నుండి దరఖాస్తు ఫారాలను డౌన్ లోడ్ చేసుకొని దరఖాస్తులకు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు దారుడు నిరుద్యోగి అయి ఉండాలని, దరఖాస్తు ఫారంతో పాటు 500 రూపాయలు విలువ డిమాండ్ డ్రాఫ్ట్ ను జిల్లా కలెక్టర్ జగిత్యాల పేరున తీసుకొని దరఖాస్తు ఫారానికి జత చేయాలని తెలిపారు. అభ్యర్థి ఏదైనా గ్రాడ్యుయేట్ లేదా అంతకంటే ఎక్కువ విధ్యర్హతతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తు ధారుణి యొక్క విద్యార్హత, కంప్యూటర్ ట్రెయినింగ్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తు దారుడు అవసరమైన మౌలిక సదుపాయాలను పెట్టుబడి పెట్టడానికి తగిన స్తోమత కలిగి ఉండాలని, 18-35 సంత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థి జగి త్యాల జిల్లాలోని అదే మండలానికి, గ్రామ పంచాయతి లేదా సమీప గ్రామ పంచాయతీకి చెందిన వాడై ఉండాలి. మీ సేవ కేంద్రాము నకు ఎంపిక చేయబడిన అభ్యర్థి, వారి మండలములో నిర్దేశించబడిన ప్రదేశములో మాత్రమే కేంద్రమును ఏర్పాటు సమయములో SSC నుండి గ్రాడ్యుయేట్ వరకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, నివాస ధ్రువీకరణ పత్రం,కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుకు అనుబంధ ముగా సమర్పించబడిన ఆధార పత్రాలు అన్నింటి పైన గెజిటెడ్ ధ్రువీకరణ చేయించి జత పరచాలని తెలిపారు. తనిఖీలో అనుమతిం చబడిన అభ్యర్థులకు మాత్రమే తదుపరి పరీక్షకు అర్హత ఇవ్వబడును అని వివరించారు. పరీక్షా విధానంలో IT (70 మార్కులు) నైపుణ్యాలను అంచనా వేయడానికి వ్రాత పరీక్షా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వ్రాత పరీక్షా, ప్రాథమిక కంప్యూటర్ నాలెడ్జ్, తెలంగాణ స్టేట్ మీ సేవా సర్వీసెస్ (objective type)పై ఉంటుందని తెలిపారు. అభ్యర్థికి (30 మార్కుల) తో ఇంటర్వ్యూ కూడా నిర్వహించడం జరుగు తుందని కలెక్టర్ వివరించారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - నీటి విడుదలపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



చివరి ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఎస్సారెస్పీ డీ 83, డీ 86 కాల్వల కింద 5వ తడి నీటి విడుదలపై సంబం ధిత అధికారులతో సమీక్షించారు. యాసం గి సాగులో నీటి విడుదలపై రైతులలో ఉన్న అప నమ్మకాలను పూర్తిస్థాయిలో తొలగించే విధం గా నీటిపారుదల, వ్యవసా య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్య టిస్తూ, సాగు నీటి విడుదలపై రైతులలో విశ్వాసం కలిగించాలని అన్నారు. ఎస్సారె స్పీ నుండి 5వ తడి కింద మన జిల్లా అధికార యంత్రాంగం అందించిన నివేదిక ప్రకారం 7 వేల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారని, మన జిల్లాలో ఉన్న డీ 83, డీ 86 కాల్వల కింద 2500 క్యూసెక్కుల నీరు అందుబాటులో ఉంటుందని, దీనిని సమర్థవంతంగా వినియోగిస్తూ పూర్తి స్థాయి ఆయకట్టుకు సాగునీరు అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న వ్యవసా య, సాగునీటి అధికారులు వెంటనే ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగునీటి విడుదలకు సంబంధించి అవలంబిస్తున్న విధానా న్ని రైతులకు తెలియజేసి, రైతులను సమన్వ యం చేస్తూ ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి చేయాలని, వారంలో 3 రోజుల పాటు (సోమ, బుధ, శని వారం) సాగునీటి విడుదలపై సమన్వయ సమావేశం నిర్వహించుకో వాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఎప్పటికప్పుడు అధికారులు సమాచారం అందించాలని, జిల్లాలో ఏ రైతు అవస్థ పడకుండా అందరికీ సమానంగా అవసరమైన మేర సాగునీరు విడుదల అవుతుందని, ప్రతి డీఈ తన డివిజన్ పరిధిలో ప్రణాళికా బద్ధంగా సాగునీరు వచ్చే విధంగా కృషి చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం కలిగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, వ్యవసాయ శాఖ అధికా రులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు సార్లు ఓడిపోయిన నువ్వే సన్నాసివి.

## - కేకే మహేందర్ రెడ్డిపై మండిపడ్డ బిఆర్ఎస్ నాయకులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల నియోజకవర్గం లో నాలుగు సార్లు ఓడిపోయిన నువ్వే సన్నాసివి అంటూ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును సన్నాసి అని సంభోదించడంపై బిఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డిని నియోజకవర్గం ప్రజలు నాలుగుసార్లు ఓడించినా బుద్ధి రాలేదన్నారు. సిరిసిల్ల నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసిన వ్యక్తి ఎవరని చిన్నపిల్లల్ని అడిగినా కేటీఆర్



పేరు చెప్తారన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కేకే పేరు ప్రస్తావించినంతమాత్రాన నియోజకవర్గంలో కేకే మహేందర్ రెడ్డి తాను గొప్ప వాడిని అనుకుంటున్నాడని విమర్శించారు. దమ్ముంటే సిరిసిల్ల నియోజకవర్గం అభివృద్ధికి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటే ఎక్కువ నిధులు తీసుకువచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేయించాలని సవాల్ విసిరారు. సిరిసిల్ల నేతన్నలకు తమ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలతో ఉపాధి కల్పించామని, చేతనైతే పేరు ఏదైనా పెట్టుకుని సిరిసిల్ల నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని సూచించారు. గల్ఫ్ బాధిత కుటుంబాలకు సహాయం చేసింది ఎవరో బాధిత కుటుంబాలను అడిగితే తెలుస్తుందని వారు చురకలాంటించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ నేలకొండ అరుణ రాఘవరెడ్డి, రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, ఆకునూరి శంకరయ్య, గుండ్లపల్లి పూర్ణచందర్, దార్ల సందీప్, అన్నారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బొడ్రాయి ప్రతిష్టాపన పై సమావేశం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో భూలక్ష్మీ, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహా ప్రతిష్టాపన తో పాటు, పోచమ్మ గుడి పున: నిర్మాణం చేపట్టేందుకు కుల పెద్దలు, గ్రామస్తులు శుక్రవారం సమావేశం అయ్యారు. అంతకుముందు పోచమ్మ ఆలయంలో చెత్త, చెదారాన్ని తొలిగించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ లో బొడ్రాయి ప్రతిష్టాపన చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించామని, అదే విధంగా దాతల సహకారంతో పోచమ్మ ఆలయంను నిర్మిస్తామని ప్రకటించారు. బొడ్రాయి ప్రతిష్టాపన కు వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారు తమ వంతుగా సహయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

## - మున్సిపల్ కమిషనర్ నాగరాజు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలో "చిట్టి గ్రూప్ "ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రంను మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత మంది మిత్రులు కలిసి గత నాలుగు సంవత్సరాలుగా ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే దాత నిజా నపురం చందు సహకారంతో 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి గ్రూప్ సభ్యులు మహేశుని మల్లేశం, జిట్టా కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, వొదెల రవికాంత్, అమరగొండ శ్రీనివాస్, శ్రీని వాస్, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, పట్టణ యువకులు పాల్గొన్నారు.



# మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల కేంద్రానికి చెందిన రాజన్నల తిరుపతి ను చొప్పదండి మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నియామకంఐయ్యారు. చొప్పదండి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ది రాజేందర్ ఉత్తర్వులు జారీ చేయగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా రాజన్నల తిరుపతి మాట్లాడుతు పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలోకి తీసుకవేళ్తానని అన్నారు. ఈ నియామకనికి సహకరించిన నాయకులకు తిరుపతి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లొ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్,ముద్దసాని రంగన్న, గాలిపెల్లి రమణ,జక్కుల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న యువతి

**సూర్య, కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిప్పాయపల్లి గ్రామం లో జీవితంపై విరక్తి చెందిన యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. కొడిమ్యాల ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన కోల జమున అనే యువతి (22) కి తల్లి తండ్రులు పెళ్లి చేయాలని వివాహ సంబం ధాలు వెతుకుతున్న సమయంలో వివాహం చేసుకోవడం ఇష్టం లేక ఇంట్లో ఎవరు లేని సమయం లో చీర తో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డట్లు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం వేములవాడ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించారని డాక్టర్లు తెలిపారు. మృతురాలు తల్లి భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# నూతన చైర్మన్ ని కలిసిన పద్మశాలి నాయకులు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన అడువాల లక్ష్మణ్ జ్యోతి లను ధర్మపురి పట్టణ పద్మశాలి సేవ సంఘం నాయకులు శుక్రవారం జగిత్యాలలో కలిసి సన్మానించారు. జగిత్యాల మున్సిపల్ ఛైర్ పర్సన్ తో పాటు లక్ష్మణ్ జ్యోతి లు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. లక్ష్మణ్ జ్యోతి లకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో ధర్మపురి పట్టణ శాఖ అధ్యక్షులు నక్క రాజేందర్, ప్రధాన కార్యదర్శి కొంక వరప్రసాద్, కోశాధికారి వేముల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీ యాజమాన్య నూతన కార్యవర్గం ఎన్నిక.

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



తెలంగాణ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం నాడు హైదరాబాదులో ఏర్పాటయింది. అధ్యక్షుడిగా బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు గా శ్రీధర్ రావు,పరమేష్ ఉపాధ్యక్షులుగా నారాయణ గౌడ్, రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శిగా యాద రామకృష్ణ, కోశాధికారిగా శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పూర్వ అధ్యక్షులు ప్రకాష్, గింజల రమణారెడ్డి, సుందర్ రాజ్, కార్యదర్శులు హరిస్మరణ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజెస్ అసోసియేషన్ (SUPMA) అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన R K & N S V విద్యాసంస్థల చైర్మన్ యాధ రామక ృష్ణకి సుప్మా అధ్యక్షులు మాదారపు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి శ్రీపాద నరేష్ ,కోశాధికారి శేఖర్ లు అభినందనలు తెలిపారు.

# నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు ఎస్ ఐ

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలంలో ని బద్దెనపల్లి స్టేజి వద్ద ఇంటి ముందర పార్క్ చేసిన మూడు మోటార్ సైకిల్ లను తగలబెట్టిన కేసులో నిందితుడు రమన్నపల్లే.కు చెందిన గడ్డం.సాయి కృష్ణ ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. నిన్న మధ్య రాత్రి/ఈరోజు తెల్లారుజామున గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపైన వెళ్తూ తన ఇంటి ముందర పార్కింగ్ చేసి ఉన్న మూడు ద్విచక్ర వాహనాలను మరియు ఇంటి షట్టర్ లను, పెట్రోల్ తో తగలబెట్టి పరారయ్యాడని సీసీ కెమెరాలు చూడగా అట్టి నిందితుడు రామన్నపల్లికి చెందిన గడ్డం.సాయి కృష్ణ అని తెలిపి ఇట్టి నిప్పు పెట్టడం వల్ల పది లక్షల నష్టం జరిగిందని అతనిపైన ఇంటియజమాని గుగ్గిల్ల.అంజయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్న తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ రామన్నపల్లి కి చెందిన నేరస్తుడు గడ్డం. సాయి కృష్ణని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన ఉపేక్షించే ప్రసక్తే లేదని చట్ట ప్రకారం తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# ప్రతిభను చాటుకున్న రాణి

## - డిఎల్, జేఎల్ ఉద్యోగాలకు ఎంపిక

**సూర్య, హుజురాబాద్**



నిరుపేద కుటుంబంలో జన్మించి తన ప్రతిభతో కష్టపడి ఉన్నత చదువులు చదవడం కాకుండా గురుకుల విద్యాసంస్థల్లో డిఎల్, జేఎల్ ఉద్యోగాలు పొంది హుజురాబాద్ కు చెందిన చెంద్యాల రాణి తన సత్తా చాటింది. హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడకు చెందిన చెంద్యాల రాణి నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ చదువుపై మక్కువతో కష్టపడి ఎంఎస్సీ ఫిజిక్స్, బిఈడి వరకు చదివింది. తర్వాత జమ్మికుంట, హన్మకొండలలో ప్రైవేటు డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేసింది. ఇటీవల మైనార్టీ బాలికల గురుకుల కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్ గా ఉద్యోగం సంపాదించింది. ఒకవైపు ఉద్యోగం చేస్తూ మరోవైపు ఉద్యోగాల పరీక్షలకు సిద్ధమయింది. ఇటీవల గురుకుల బోర్డు ప్రకటించిన ఫలితాల్లో డిగ్రీ కళాశాల లెక్చరర్ గా, జూనియర్ కళాశాల లెక్చరర్ గా ఉద్యోగాలు రెండు సాధించింది.

**పట్టుదలతో సాధించా.... రాణి**

బాల్యంలో చదువు కోసం నేను కష్టపడ్డప్పుడు ఎలాగైనా భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని భావించి కష్టపడి రెండు ఉద్యోగాలు సాధించానని చెంద్యాల రాణి అంది.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని పాతదామరాజ్ పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. మూడు లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్ పాల్గొన్నారు.

# ప్రతిభకు చలించి మానవతను చాటుకున్న ఎమ్మెల్యే

**సూర్య బోయినపల్లి**

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం రోజున బోయినపల్లి మండలం గుండన్నపల్లి గ్రామంలో రూ.10 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సమయంలో ఒక తల్లి ఆవేదనను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం చేశారు.స్థంభంపల్లికి చెందిన సింగారపు అనిత కుమార్తె నిహారిక ప్రతిభ ఉండి ఉన్నతవిద్య చదువుకొనుటకు ఇబ్బందిపడుతున్న దయనీయ పరిస్థితికి చలించరు. నిస్సహాయులకు నిరుపేదలకు సహాయం చేయాలని తనవంతు ఆర్థిక సహాయంగా రూ.10000 అందించారు.



# "సూర్య" కథనానికి స్పందన.

**- శ్రీ రాజరాజేశ్వర నాగాలాయ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేస్తూ జీవో జారీ - ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా రాములు యాదవ్**

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలో ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రమైన కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలాయ పరిస్థితిపై ఫిబ్రవరి 22న సూర్య దినపత్రికలో ప్రచురితమైన "టెండర్లు అయ్యేనా నాగయ్య.. ఉత్సవాలు జరిగేనా శివయ్య" మహాశివరాత్రి సమీపిస్తున్న ఉత్సవ కమిటీ ఊసే లేదు అనే శీర్షికన వార్తా కథనం ప్రచురితమైంది. ఇట్టి కథనానికి స్పందించిన జిల్లా దేవాదాయ శాఖ అధికారులు మరియు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, మాజీమంత్రి టీ. జీవన్ రెడ్డి ఆలయ అభివృద్ధి పట్ల, కమిటీ ఏర్పాటు పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినానికి ముందు ఆలయ నూతన ఉత్సవ పాలక మండలి సభ్యులను నియమించి, ఉత్సవ కమిటీ చైర్మన్ సైతం నియమించాల్సి ఉండగా ఇప్పటికీ నూతన పాలకమండలి లేకపోవడంతో ఆలయ అభివృద్ధి అంతంతమాత్రంగానే కొనసాగుతుందనీ, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో గత రెండేళ్ల క్రితం ఆలయ పాలకమండలి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి, మళ్లీ నేటి వరకు నూతన పాలక మండలి ఏర్పాటు చేయకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలపడంతో, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ వి. అనిల్ కుమార్ కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలాయ ఉత్సవ కమిటీ సభ్యులను ప్రకటిస్తూ జీవో జారీ చేసారు.

సూర్య ఎఫెక్ట్







**ఉత్సవ కమిటీ చైర్మన్ గా రాములు యాదవ్.**

శ్రీ రాజరాజేశ్వర నాగాలాయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా కొత్తపేట గ్రామానికి చెందిన యువకుడు దానం రాములు యాదవ్ నియామకం అయ్యారు. కమిటీ సభ్యులుగా మాదజల (కొత్తపేట), బోదాసు రాజన్న(వడ్డెర కాలనీ), బోదాసు నరసయ్య (వడ్డెర కాలనీ), ఏనుగు నాగిరెడ్డి (మూట పెల్లి), ముక్కెర ముత్యం(మూట పెల్లి), బొంగోని భూమా గౌడ్ (కొత్తపేట), చెరుకు రాజేశ్వర శర్మ (ఆలయ అర్చకులు) లతో కూడిన కమిటీ సభ్యులను మహాశివరాత్రి ఉత్సవ కమిటీ గా ఏర్పాటు చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ప్రకటన వెల్లడించారు.

# పంచాయతీ కార్యదర్శిని తొలగించాలి

**- ఎంపీడీఓ కు పిర్యాదు చేసిన కొలనూర్ గ్రామస్తులు**

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చిన చర్యలు తీసుకొని పంచాయతీ కార్యదర్శిని తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామ శివారులోని వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చి రియల్టర్లు విక్రయిస్తున్నారని జిల్లా అదనపు కలెక్టర్ కు పిర్యాదు చేయగా ఎంపీఓ క్షేత్ర



స్థాయిలో విచారణ జరిపి అక్రమ వెంచర్ లో ఎవరు ప్లాట్లు కొనవద్దని, నిర్మాణాలు చేయరాదని అట్టి స్థలంలో సైన్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఉన్నతాధికారుల ఆదేశాల బేఖాతరు చేస్తూ, గ్రామపంచాయతీకి రావాల్సిన వాటా 1.08 ఎకరాల భూమిని రాకుండా అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. కొలనూర్ కార్యదర్శిని వెంటనే తొలగించి ఇంకో కార్యదర్శిని నియమించాలని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నగర అభివృద్ధికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టియుఎఫ్ఐడిసి) తో పాటు వివిధ పథకాల ద్వారా భారీగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం ఇక్కడి నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో పాటు పలువురు కార్పొరేటర్లు క్షీరాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలోనే రామగుండం నియోజకవర్గానికి దాదాపుగా రూ.150 కోట్ల వరకు నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. పెద్ద మొత్తంలో నిధులు వచ్చేందుకు కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. నగర పాలక సంస్థకు మంజూరైన నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, 29 వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే రామగుండం నగరానికి రూ.126 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకోచ్చేందుకు శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పూర్తిస్థాయిలో కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జనగామ కవితా సరోజినీ, బాల రాజ్ కుమార్, ముస్తాఫా మహమ్మద్, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, అడ్డాల రామస్వామి, సలీం, నీలం గణేష్, పొన్నం లక్ష్మణ్ గౌడ్, గణముక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ లలితాంబిక విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు.

**సూర్య,రాయికల్**



వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య.. యజ్ఞ హోమాల మధ్య, భక్తుల శ్రీ మాత్రే నమః నామస్మరణ మధ్య శ్రీ లలితాంబిక విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం రాయికల్ పట్టణంలో ఘనంగా ముగిసింది. పట్టణంలోని వీరాపూర్ రోడ్డు ప్రక్కన గల జన్మయ చెరువు సమీపాన ప్రకృతి అందాల మధ్య నిర్మించిన శ్రీ లలితా మాత ఆలయంలో శ్రీశ్రీశ్రీ లలితాంబిక శక్తిపీఠం కమిటీ సభ్యులు, హీరేన్ రేకి హీలింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25 నుండి మొదలైన విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు శుక్రవారంతో ఘనంగా ముగిసాయి. ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు వందలాది మంది మహిళా భక్తుల మధ్య ఘనంగా జరగగా, శృంగేరి పీఠ రిత్వికులచే, శ్రీ రామకృష్ణ గురుజి నేతృత్వంలో గురువారం వినాయకుడు, గోపాలకృష్ణ, సుబ్రహ్మణ్య స్వామి, అభయాంజనేయ స్వామి, శ్రీ లలితా మాత విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ఉత్సవ కార్యక్రమాలు ముగిసాయి. ఇట్టి కార్యక్రమంలో లలితాంబిక శక్తిపఠం కమిటీ అధ్యక్షులు సందన వేణి గంగాధర్, కమిటీ సభ్యులు సురతానీ భాగ్యలక్ష్మి, మోర నరసయ్య, బిరుదు రాజు సుభాష్ రాజు, చింత ప్రకాష్, బోడుగం లింగారెడ్డి, పాలడుగు సంజీవరెడ్డి, తోకల రాజేందర్, మిట్టపల్లి జగదీశ్వర్, వేముల కవిత, పద్మ, పరమేశ్వర్, లత, సంగీత, స్వప్న, శ్యామల, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై విమర్శలు సరికాదు

**సూర్య, హుజురాబాద్**

మాజీ మంత్రి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుపై ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ విమర్శలు చేయడం సరికాదని టిఆర్ఎస్ నాయకులు కొలిపాక సమ్మయ్య అన్నారు. మంత్రిగా రాష్ట్రంలో ఐటీ పరిశ్రమ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమపడిన కేటీఆర్ ను బల్మూరి వెంకట్ విమర్శలు చేయడమేమిటని, ఇద్దరి స్థాయి ఒకటేనా అని ఆయన అన్నారు. మరోసారి విమర్శలు చేయరాదని ఆయన తెలిపారు.



## సింగరేణి ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కరించాలని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ కి లద్నాపూర్ భూనిర్వాసితులు కోరారు. రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా సన్మానం చేసి లద్నాపూర్ గ్రామానికి సంబంధించిన 283 ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సిఅండ్ఎండి మంత్రి శ్రీధర్ బాబు ఈ సమస్యపై చాలా సార్లు మాతో మీటింగ్ లో చెప్పినారని, అతి త్వరలో మీరు శుభవార్త వింటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీపాద రావు జయంతి ఏర్పాట్లను పరిశీలించిన డిపిఓ ఆశా లత

**సూర్య ముత్తారం**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని నిర్ణయించడంతో జయంతి ఏర్పాట్లను పెద్దపల్లి డిపిఓ ఆశా లత పరిశీలించారు. ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో ఉన్న శ్రీపాద రావు విగ్రహాన్ని డిపిఓ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లత, ఎంపీఓ వేణు మాధవ్, కోళ్ల సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.



## గండ్రపల్లి సేవ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, జమ్మికుంట రూరల్**

గండ్రపల్లి సేవ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం జరిగింది. వివరాల ప్రకారం.... జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో పుట్టి పెరిగిన గాదె ప్రభాకర్ పటేల్ మానవసేవే మాధవసేవ అని నమ్మి సేవే తన మార్గంగా ఎంచుకొని తన గ్రామంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఆపద సమయంలో ప్రజలకు నేనున్నానని ధైర్యమిస్తూ కరోనా టైంలో పేద ప్రజలకు సహాయం చేస్తూ తన సేవా దృక్పథాన్ని చాటుకోవడమే కాకుండా తన మిత్రబృందంతో కలిసి తనకు ఎంతో ఇష్టమైన ఊరు పేరు మీద గండ్రపల్లె సేవా ఫౌండేషన్ నెలకొల్పి ఎన్నో సేవలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతూ సంస్థ పేరు మీద నూతన 2024 క్యాలెండర్ ను శుక్రవారం జమ్మికుంట మండల పట్టణ సిఐ రవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకెన్నో చేయాలని సూచనలు ఇస్తూ ఆనందం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో గండ్రపల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్, ఓర్సు ప్రవీణ్, రౌతు అఖిల్, రాకేష్, నిఖిల్, మేక అనిల్, తన మిత్రబృందం పాల్గొన్నారు.

# సూర్య ఘర్ కోసం దరఖాస్తు చేసుకోండి

**సూర్య, హుజురాబాద్**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకం కోసం అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం అధికారి యు. మహేందర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారికి పక్కా ఇల్లు (గ్రౌండ్ ఫ్లోర్) గల వారు, ఒకటవ, రెండు అంతస్తులు గలవారు వారి ఇంటి పైకప్పులపై సోలార్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. 1 కిలోవాట్ల ప్లాంట్ ఏర్పాటు చేసుకున్న వారికి రూ. 30 వేలు, 2 కిలోవాట్ల ప్లాంట్ ఏర్పాటు చేసుకున్న వారికి రూ. 60 వేలు, 3 కిలోవాట్లు లేదా అంతకన్నా ఎక్కువ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నవారికి రూ. 78 వేలు గరిష్ఠ రాయితీ లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకం రిజిస్ట్రేషన్ కోసం ఆసక్తి కలిగిన వినియోగదారులు ఇంటి నెంబర్, కరెంట్ బిల్ నకలు అందజేస్తే వారి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తారు. నమోదైన తరువాత సంబంధిత అధికారులు సోలార్ ప్లాంట్‌లను మీ ఇంటికే వచ్చి ఇన్‌స్టాల్ చేస్తారని ఆయన తెలిపారు.

# సిమెంటు రోడ్లు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాల**

రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అభయాంజనేయ స్వామి ఆవరణ లో ( వకీల్ పల్లె ) ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో సాంక్షన్ అయిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య లు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో



పన్నూర్ ఎంపీటీసీ కొప్పుల గణపతి, పన్నూర్ ఎంపీటీసీ చిందం మహేష్, నాగేపల్లి ఎంపీటీసీ తీగల సమ్మయ్య, రామగిరి మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండారి.సదానందం, రామగిరి మండలం ఎస్సి సెల్ అధ్యక్షుడు కండే పోషం, రామగిరి మండలం అసంఘటిత కార్మిక సంఘం అధ్యక్షుడు ఉడుత శంకర్, రామగిరి మండలం ఎన్ఎస్ఐ అధ్యక్షుడు మోత్కూర్ నవీన్, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, రామగిరి మండలం మహిళా ఉపాధ్యక్షురాలు జాగారి రజిత, సెంటినరీ కాలనీ టౌన్ మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి, వకీల్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుందారపు కొమురయ్య, మోత్కూరు శ్రీనివాస్, గూగుల త్ ప్రవీణ్ కుమార్, కుందారపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూపాక సమ్మక్క జాతర ఆదాయం రూ. 5 లక్షలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో జరిగిన సమ్మక్క – సారలమ్మ జాతర హుండీ లెక్కింపు శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగింది. హుండీ లెక్కించగా 5,53,855 రూపాయలు వచ్చాయని జాతర కమిటీ చైర్మన్ దాసరి సదయ్య గౌడ్ తెలిపారు. టికెట్ ద్వారా 71,000 రూపాయలు, వేలంపాట ద్వారా 72,000 రూపాయలు, హుండీ ఆదాయం 4,10,855 రూపాయలు వచ్చినట్లు ఆయన తెలిపారు.

**హుజురాబాద్ జాతర ఆదాయం 15 లక్షలు...**

హుజురాబాద్ రంగనాయకుల గుట్ట వద్ద జరిగిన సమ్మక్క జాతర హుండీ ఆదాయం 15,61,516 రూపాయలు వచ్చినట్లు జాతర కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి తెలిపారు. టికెట్ల ద్వారా 3,53,075 రూపాయలు, వేలంపాట ద్వారా 1,58,500 రూపాయలు, హుండీ ఆదాయం 10,49,941 రూపాయలు వచ్చినట్లు ఆయన తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబు ఆపన్న హస్తం

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాద్ ఎల్.బి నగర్ చెందిన రాంరెడ్డి గత కొద్దిరోజులుగా బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతుండగా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుద్దిళ్ల శ్రీను బాబు దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే వారు స్పందించి రూ.2,50,000/– ఎల్ఓసీ ఇప్పించడం జరిగింది. దీనికి వారి కుటుంబం ఆపదలో ఉన్న వారిని దేవుడిలా మంత్రి శ్రీధర్ బాబు కాపాడారని, ఇన్చార్జి మహేందర్ యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంధాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు లడ్డు, కాంగ్రెస్ యూత్ నాయకులు బర్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బి సి గురుకుల పాఠశాలలో 6,7,8 తరగతులు(ఇంగ్లీష్ మీడియం) లో మిగిలి ఉన్న బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం నిర్వహించే బ్యాక్ లాగ్ సెట్ పరీక్షను మార్చి 3 వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నామని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల అధికారి గౌతమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో కరీం నగర్ , జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లా కేంద్రాల్లో మొత్తం 29 పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యా శాఖాధికారి గారి సహకారం తో ఏర్పాటు చేయడం జరిగింది. కరీం నగర్ లో 9, జగిత్యాల లో 9, పెద్దపల్లిలో 6, రాజన్న సిరిసిల్ల లో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్ష సమయం ఉ .10.00 నుండి 12.00 గం " ల వరకు. విద్యార్థులు గంట ముందు గానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. హాల్ టికెట్,బ్లు లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్, పరీక్ష ప్యాడ్ తీసుకు రావలెను. పరీక్ష ఆబ్జెక్టివ్ ఓ ఎం ఆర్ పద్ధతి లో ఉంటుంది. ఇంకా హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకొని వారు https//:mjpt-bcwreis.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా పొందవచ్చు.

## నేడు పొత్తురులో "కవ్వంపల్లి"మార్నింగ్ వాక్

**సూర్య. ఇల్లంతకుంట.**

నేడు శనివారం మండలంలోని పొత్తురు గ్రామంలో మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఉదయం 6 గంటలకు రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ శనివారం ప్రకటన లో తెలిపారు.గ్రామంలో వాకింగ్ చేస్తూ ప్రజా సమస్యలపై,ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల్లో భాగంగా అమలు చేసిన, చేస్తున్న పథకాల గూర్చి అడిగి తెలుసుకోనున్నట్లుగా తెలిసింది.ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పల్స్ పోలియోను జయప్రదం చేయండి

### - డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల మూడవ తేదీ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ పరిధిలోని సైదాపూర్, శంకరపట్నం, హుజురాబాద్ అర్బన్, చెల్పూర్, వీణవంక, ఇల్లంతకుంట, వావిలాల, జమ్మికుంట అర్బన్ ప్రాంతాల పరిధిలో అప్పుడే పుట్టిన శిశువు దగ్గర నుండి 5 సంవత్సరముల వయసు గల పిల్లల అందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పిల్లలకు వేసే రెండు చుక్కలు శిశువులకు జీవితాంతం శిశు పక్షవాతం రాకుండా ఉంటుందని చెప్పారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో ఐదు సంవత్సరాల లోపు 22,653 పిల్లలు ఉన్నారని, వీరందరికీ మూడవ తేదీ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేస్తారని ఆయన తెలిపారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి 185 బూతులు ఏర్పాటు చేసినట్లు, 800 మంది సిబ్బంది పనిచేస్తారని ఆయన తెలిపారు. పల్స్ పోలియో పర్యవేక్షణగాను 20 రూటులను, 9 మొబైల్ టీములు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. డివిజన్ పరిధిలో దాదాపు 42 ఐ రిస్క్ ఏరియాస్ లో ఉన్నట్టు, ఈ ఏరియాలో ఉన్న పిల్లలందరికీ చుక్కలు వేస్తామని తెలిపారు. మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు బస్టాండ్లలోనూ, రైల్వే స్టేషన్లలో కూడా సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. 4, 5వ తేదీలలో సిబ్బంది అందరూ ఇంటింటికి తిరిగి అర్హులైన పిల్లలకు చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అంగన్ వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ సూపర్ వైజర్లు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్ హుస్సేన్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల రక్షణనే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**సూర్య. ఇల్లంతకుంట.**

మహిళల రక్షణకే షీ టీమ్ ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తుందని ఏఎస్పై ప్రమీల అన్నారు. శుక్రవారం మండలంలోని దాచారం గ్రామంలో షీ టీమ్ పై గ్రామస్థులకు, విద్యార్థినిలకు,యువతులకు అవగహన కల్పించారు. ఆకతాయిల వల్ల మరే విధమైన వేధింపుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించవచ్చని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయప డొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైన లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలన్నారు.మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించి నట్లయితే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.పోలీస్ కానిస్టేబుల్ ప్రియాంక, శ్రీధర్, విద్యార్థులు, యువతులు పాల్గొన్నారు.





## రామన్నపేటలో రైతులకు అవగాహన

**సూర్య మల్యాల**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ విశ్వవిద్యాల సిరిసిల్ల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి(ఆర్ఏ డబ్ల్యుఇపి)కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామన్నపేటలో గ్రామంలో రైతు వేదిక కార్యాలయంలో విశేషణాత్మక తులనం సామాజిక వనరులు తదితరఅంశాలపై ముగ్గులతో చిత్రాలు వేసి రైతులకు ప్రజలకుఅవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు సి హెచ్ రాఘవేంద్ర ఎస్ వి రాజు వర్ధన్ జే వేణుమాధవ్ పి రాజువర్ధన్ గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు



## వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి ఏ .మంజుల

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని తక్కలపల్లి లంబాడి పల్లి గ్రామాల్లో వరి పొలాలను వ్యవసాయ విస్తరణఅధికారి ఎ మంజుల శుక్రవారం పరిశీలించారు వరి పంటలో కాండం తొలుచు పురుగు వలనఎక్కువగా నష్టం జరుగుతుంద న్నారు దీని నివారణకు కార్టప్ హైడ్రో క్లో రైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి క్లోరాంత్ర నీలిప్రోల్ 60 %ఎశ్రీ% ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు అలాగే ప్రస్తుతం వాతావరణం లో మబ్బులు ఉండడం వలన వారిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉందన్నారు దీని నివారణ కుఐసాప్రోతానిల్ 1.5 %ఎశ్రీ% లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో కట్కూరి కరుణాకర్ శంకర్ నారవేణి నారాయణ గంగుల ఆంజనేయులు శేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ కూలీ కూతురు ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపికైన మహిళ

**సూర్య ఎండపల్లి**



ప్రభుత్వం ప్రకటించిన గురుకుల ఉద్యోగ ఫలితాలలో వ్యవసాయ కూలీ కూతురు ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు ఫలితాలు వచ్చాయి మండలంలోని పాతగూడూరు గ్రామానికి చెందిన మేడిపల్లి అంకిరెడ్డి శ్రీ లక్ష్మీ ల, కూతురు శ్రీ విద్య ను వ్యవసాయకూలీ పనులు చేస్తూ పీజీ చదివించి నంది మేడారం గ్రామానికి చెందిన సాన రాజేందర్ కు, ఇచ్చి వివాహం చేశారు.తండ్రి కష్టాన్ని వృధా చేయకుండా భర్త ప్రోత్సాహంతో చదివి గురుకుల పరీక్ష లో ప్రతిభ చూపి పిజిటి,జేఎల్ ఉద్యోగాలకు ఎంపికైంది.శ్రీ విద్య ఎంపిక కావడం పై మాజీ ఎంపిపి పోనుగోటి శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ లు కొంగల జగదీశ్వర్ రెడ్డి, కొంగల చంద్రా రెడ్డి, నాయకులు శ్రీశైలం యాదవ్, జక్కుల రవి గ్రామస్థులు అభినందించారు.

## నాగార్జున డైరీ కి ఉత్తమ డైరీ అవార్డు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద గల నాగార్జున డైరీ కి ఉత్తమ డైరీ గా అవార్డు పొందింది. షిఫ్ట్ అండ్ లెఫ్ట్ సంస్థ ఇటీవల తెలంగాణలోని డైరీలలో ఉత్తమ నాణ్యత, ఉద్యోగులకు సేవలు అందించడంలో ముందున్న నాగార్జున డైరీ కి హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందజేశారు. ఈ అవార్డును ప్రముఖ సినీ నటి ప్రణీత తో నాగార్జున డైరీ డైరెక్టర్ పుల్లూరి గణేష్ రావు, సీఈఓ కృష్ణ ప్రసాద్, అకౌంట్స్ మేనేజర్ సంతోష్ కుమార్ లు అందుకున్నారు. డైరీ కి అవార్డు రావడం పట్ల పుల్లూరు ప్రభాకర్ రావును పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు అభినందించారు.

# ఇండ్ల నిర్మాణంపై వారంలో నిబంధనల ప్రకటన

## - రెండు నెలల్లో కొత్త రేషన్ కార్డుల జారీ - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

ఇండ్ల నిర్మాణంపై వారంలో ప్రభుత్వం నిబంధనలు ప్రకటిస్తుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల లోని ఇందిరా భవన్ లో శుక్రవారం కాంగ్రెస్ విలేకరులతో మాట్లాడారు. మల్కాజ్ గిరి నుండి సీఎం పోటీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ వాస్తవాలు తెలుసుకో, కేటీఆర్ మాట్లాడే తీరుతో బీఆర్ ఎస్ గెలుస్తుందన్న ఒక్క మెదక్ ఎంపీ సీటు కుడా గెలిచే అవకాశం ఉండదన్నారు. రెండు టీఎంసీ లు ఉపయోగించకుండా మరో అదనపు టీ ఎం సీ కోసం అనుమతులు లేకుండా చేపట్టడం నేరమని అన్నారు. తుమ్మడి హెట్టీ వద్ద 160 టీఎంసీ ల నీరు లభ్యత ఉందని నివేదిక ఉండగా తుమ్మడి హేట్టి నుండి కిందికి దించటానికి మరో నివేదిక సైతం ఇచ్చారని చెప్పారు. 148 మీటర్ల ఎత్తు బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుందని, ఒక్క లిఫ్ట్ తో ఎల్లంపల్లి కి నీరు చేరేదని కేంద్ర జలవనరుల శాఖ నిపుణులు వేదిర శ్రీరామ్ నివేదిక ఇచ్చారని చెబుతూ మెడిగడ్డ పిల్లర్లు కుంగడం టెక్నికల్ లోపమని పేర్కొంటున్నారని తెలిపారు. ఇకనైనా



జ్ఞానోదయం చేసుకోమ్మని కేటీఆర్ కు సూచించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే పెన్షన్ ,ఇళ్లు రాదని బి ఆర్ ఎస్ నాయకులు ప్రచారం చేశారని, ఆచరణకు సాధ్యం కాని హామీలు కాంగ్రెస్ నాయకులు ఇచ్చారని ప్రచారం చేశారని,కానీ అవి అమలుచేసి చూపిస్తున్నామని, అందులో ఉచిత బస్సు రవాణా నూరుశాతం విజయవంతం అయిందని జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అడ బిడ్డలను గౌరవించడం హిందూ సంప్రదాయమని పేర్కొంటూ అడబిడ్డలను గౌరవించడం నేర్చుకోవాలని కేటీఆర్ హితవు పలికారు. నేటి నుండి గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అమలు చేస్తున్నమన్నారు. ప్రజా పాలనలో ధరకాస్తు చేసుకున్న వారందరికీ 200 యూనిట్ల మాఫీ వర్తిస్తుందని తెలిపారు. ప్రజా పాలనలో ధరకాస్తు చేసుకొని వారు తక్షణమే ధరకాస్తు చేసుకోవాలని జీవన్ రెడ్డి సూచించారు. దేశంలోనే 90 శాతం మంది లబ్ది పొందే గొప్ప సంక్షేమ కార్యక్రమ రేషన్ కార్డు లేని వారందరికి రెండు నెలల్లో రేషన్ కార్డు జారీ చేస్తామని తెలిపారు. గ్యాస్ కంపెనీలకు ముందే డిపాజిట్ చేస్తున్నామని చెబుతూ సిలిండర్ ధర ఎంత ఉన్నప్పటికీ రు.500లకే సిలిండర్ అందుతుందని, నేటితో మూడు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. ఇండ్ల నిర్మాణాలపై వారం రోజుల్లో నిబంధనలు అమలుపై ప్రభుత్వం ప్రకటన చేస్తోందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకనైనా కేటీఆర్ స్థాయికి తగిన విధంగా మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హితవు పలికారు. అనంతరం పోచంపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ లో చేరగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. సమావేశంలో నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, గాజంగి నందయ్య, గాజుల రాజెందర్, మన్సూర్ అలీ, కొత్త మోహన్, గుండా మధు, జున్ను రాజేందర్,బొల్లి శేఖర్, మ్యాన మహేష్, భీరం రాజేష్, గంగాధర్ పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య వీణవంక**



మానకొండూరు మండలం ఊటురు గ్రామానికి చెందిన కను కుంట్ల శ్రీనివాస్ అదే గ్రామ మానెరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా టిఎస్ 02 యుసి 8446 నంబర్ గల ట్రాక్టర్ లో శుక్రవారం ఇసుక రవాణా చేస్తుండగా అటు వైపు గస్తీ కి వెళ్లగా వీణవంక మండలంలోని మామిడాలపల్లి శివారులో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని, ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. వంశీ కృష్ణ తెలిపారు.



# విద్యార్థులకు తాగు నీరును అందించడం ఆనందంగా ఉంది

## - ప్రతిమ పౌండేషన్ ప్రతినిదులు : వికాస్ రావు - దీప వికాస్

**సూర్య - కథలాపూర్**

విద్యార్థులకు తాగునీరును అందించడం ఆనందంగా ఉందని కరీంనగర్ ప్రతిమ పౌండేషన్ ప్రతినిదులు, వైద్యులు చెన్నమనేని వికాస్ రావు, దీప - వికాస్ లు అన్నారు. శుక్రవారం మండలంలోని మోడల్ పాఠశాల లో ప్రతిమ పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించి మాట్లాడారు. ఎండ కాలంలో విద్యార్థులు డెహైడ్రేషన్ వల్ల ఇబ్బందులు ఎదురుకుంటున్నారని పలువురి సూచన మేరకు ఏర్పాటు చేసామని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి పాఠశాల కు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. ప్రభుత్వం పాఠశాల ల్లో విద్యార్థులకు మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఆట వస్తువులను, వాటర్ ప్లాంటు వంటి పై దృష్టి సారించాలని అన్నారు. రానున్న కాలంలో ప్రతిమ పౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలను కుల మతాలకు ఆతీతాంగా సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లొ పాఠశాల ప్రిన్సిపల్ నరేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు రాచమడుగు వెంకటేశ్వర రావు, ఎడమల వినోద్ రెడ్డి,మల్యాల మారుతి,బద్రి సత్యం, గాందారి శ్రీనివాస్,ఎ ఎం సి మాజీ అధ్యక్షుడు గంగారెడ్డి తదితరులు ఉన్నారు.



# సంఘాల అభివృద్ధికి ఎస్ డీ ఎఫ్ నిధులు మంజూరు

**సూర్య మేడిపల్లి**

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో మంజూరైన ఎస్ డీ ఎఫ్ నిధుల ప్రొసీడింగ్స్ కాపీలను మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి చేతుల మీదుగా శుక్ర వారం రోజు అందజేశారు.దామ్మన్న పేట్ గ్రామం ఒడ్ కుల సంఘానికి 2లక్షలు, వల్లంపల్లి గ్రామం మున్నూర్ కాపు సంఘానికి 3లక్షలు, ముదిరాజ్ సంఘానికి 2 లక్షలు, మేడిపల్లి మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘానికి 4 లక్షల ప్రొసీడింగ్స్ కాపీలను అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ కు సంఘాల పెద్దమనుషులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమం లో మండల యువజన కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్,అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, మండల వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి,మండల బీ సీ సెల్ జనరల్ సెక్రెటరీ దానిషెట్టి రాజం,సీనియర్ నాయకులు దాసరి శంకర్, ఉరుమడ్ల నర్సయ్య,ఎస్ సీ సెల్ ప్రెసిడెంట్ మ్యాదరి లాజర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతిభకు చలించి మానవతను చాటుకున్న ఎమ్మెల్యే

**సూర్య బోయినపల్లి**

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం రోజున బోయినపల్లి మండలం గుండన్నపల్లి గ్రామంలో రూ.10 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సమయంలో ఒక తల్లి ఆవేదనను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం చేశారు.స్థంభంపల్లికి చెందిన సింగారపు అనిత కుమార్తె నిహారిక ప్రతిభ ఉండి ఉన్నతవిద్య చదువుకొనుటకు ఇబ్బందిపడుతున్న దయనీయ పరిస్థితికి చలించరు. నిస్సహాయులకు నిరుపేదలకు సహాయం చేయాలని తనవంతు ఆర్థిక సహాయంగా రూ.10000 అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ ,ఎంపీటీసీ అక్కెనపల్లి ఉపేందర్ , మేడుదుల రాజేష్ ,కొప్పుల నగేష్ ,మాజీ సర్పంచ్ కొప్పుల లక్ష్మీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## - కాంగ్రెస్ మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

## - మండల యూత్ అధ్యక్షుడు శివరామకృష్ణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రకటించి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గృహలక్ష్మి, గృహజ్యోతి పథకాన్ని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరామణరావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని కాంగ్రెస్ పార్టీ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు. సొన్నాయిటెంకం టెంకం. శివరామకృష్ణ,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి ఆషాడపు సురేష్, నాయకులు పులి ఇంద్రకరణ్ రెడ్డి, గరిగంటి. ఐలయ్య, కొంతం మధుకర్, బందెల శ్రీనివాస్, గడ్డం రాజేష్, కొంతం శ్రీకాంత్, అపరాధపు పవన్, అల్లం వెంకటేష్, తో పాటు మహిళలు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.





# ముదిరాజ్ యూత్ నూతన కమిటి ఎన్నిక

**సూర్య కోనరావుపేట**

కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ముదిరాజ్ యూత్ అధ్యక్షుడిగా అన్నబోయిన అభిషేక్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పడిగే అజయ్ ,ప్రదాన కార్యదర్శి ఎర్రం సతీశ్ ,కార్యదర్శిగా శ్రీరాముల పర్శారములు,క్యాషియర్ పిట్టల ప్రశాంత్ ,సలహాదారుగా శ్రీరాముల అనిల్ , కార్యవర్గ సభ్యులు గా మల్లవెని విజయ్ ,రామిడి సంజీవ్ ,తుమ్మల శ్రీనివాస్ , పిట్టల వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడు అన్నబోయిన అభిషేక్ మాట్లాడుతూ ..నాపై నమ్మకం తో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ముదిరాజ్ యువత కు కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిరాజ్ యువత అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన దేవేందర్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దేవేందర్ కాంగ్రెస్ పార్టీకి, గ్రామ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు ఆయన మండల శాఖ అధ్యక్షునికి పంపిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీకి రాజీనామా చేస్తున్నానని, వెంటనే తమ రాజీనామాను ఆమోదించాలని మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్యను కోరినట్లు ఆయన తెలిపారు.

# పంట పొలాలను పరిశీలించిన మండల వ్యసాయ అధికారి పర్లపల్లి జ్యోతి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో శుక్రవారం రోజు మండల వ్యవసాయ అధికారి పర్లపల్లి జ్యోతి వరి పొలాలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితితుల్లో వరిలో మొగి పురుగు అగ్గితెగులు ను గుర్తించడం జరిగింది. ప్రస్తుత పిలక దశలో నివారణ చేయకపోతే కోత టైం లో తెల్ల కంకులు, మెడ విరుపు వచ్చి దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది. కావున రైతులు ఎప్పటికప్పుడు నివారణ చర్యలు చేపట్టాలని తెలపడం జరిగినది. అగ్గితెగుల లోప%శీ% నివారణకు ట్రైసైక్లోజోలు120 గ్రాములు మొగి పురుగు నివారణ కు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోంతినిలిప్రోల్ 60 మిల్లీ లీటర్ , నీటితో కలిపి స్ప్రే చేసుకోవాలని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఏఈవో వి.మంజుల తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల కేరింతల మధ్య ఘనంగా అల్ఫోర్స్ "చకీల్"

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు ప్రాథమిక దశనుండే చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండడమే కాకుండా వాటిలో పాల్గొనేలా ప్రోత్సహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. మంకమ్మ తోటలోని ఆల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ పాఠశాలలో 'అల్ఫోర్స్ చకిలో" పేరుతో అట్టహాసంగా నిర్వహించినటువంటి మొదటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు సాంప్రదా యబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి, విద్యల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా ర్థులకు ఇంటి వాతవరణం తలపించే విధంగా బోధనను అందిస్తూన్నామని, నేటి పోటీ ప్రపంచంలో చిన్నారులకు కళల పట్ల అవగహన కల్పించాలని, వాటిలోని విషయాలను చాలా ఉత్సహాంగా తెలపాలని చెప్పారు. కళల వలన ఎన్నో లాభాలు ఉంటాయని వాటియొక్క విలువలు చాలా విశిష్టమైనవని తెలియజేశారు. ప్రత్యేకంగా చిన్నారులకు సంస్కృతి వైభవం పట్ల అధ్యయనం చేసి వాటిలోని విషయాలను సులభమైన పద్ధతులలో చెప్పాలన్నారు. కళ అంటే కేవలం నాట్యం, గానమే కాకుండా ఇతరులను సంతోషింపజేయడం, కఠినతరమైన విషయాలను సులువుగా నేర్చుకోవడం కళలో భాగమేనని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రపంచ స్థాయి ప్రమాణాలను పాటిస్తూ ఎటువంటి లోటు లేకుండా చిన్నారులకు ఇంటి వాతావరణం మర్చేలా ఉత్తమ విద్యను అందిస్తూ తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలవడం చాలా హార్షించే విషయమని చెప్పారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు



ఇష్టానుసారంగా వారికి నచ్చిన రంగంలో నిపుణులచే శిక్షణ ఇప్పించి ముందంజలో నిలిచేందుకు ప్రయత్నించాలని కోరారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సాధ్యమైనంత వరకు పుస్తకపఠనంతో పాటు సామాజిక స్పృహను పొందడానికై పయనించాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఎటువంటి లోటు లేకుండా వసతులు కల్పించడం జరుగుతు న్నదని మరియు క్రీడా స్ఫూర్తిని పెంపొం దించడానికై వివిధ క్రీడా పోటీలను సైతం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి అంతర్గాం మండలంలోని కుందనపల్లి గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ను శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఎన్టీపీసీ సిఎస్ఆర్- సిడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవంతో పాటు రామగుండం పట్టణం జీరో పాయింట్ నుండి మల్యాల గ్రామం వరకు బీటి రోడ్ శంకుస్థాపన పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఎన్టీపీసీ యాజమాన్యం సిఎస్ఆర్-సిడి నిధులను ప్రభావిత గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో కేటాయించాలని కోరారు. కుందనపల్లి గ్రామంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కుందనపల్లి గ్రామ ప్రజలకు ఆర్వో వాటర్ అందించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ కేదార్ రంజన్ పాండు, డీజీఎం (హెచ్ఆర్) శామ్యూల్ ప్రశాంత్ తో పాటు పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## టీబీ పై అవగాహన సదస్సు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దబొంకూర్ లోని మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, టీబి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సంయుక్తంగా టీబీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ విచ్చేసి మాట్లాడారు. భారతదేశాన్ని 2025 కల్లా టి బి రహిత దేశంగా చేయాలన్న దృఢ సంకల్పముతో కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. పిల్లలకి టీబి లక్షణాలను కావలసిన తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను పిల్లలకు వివరించారు. టీబి అనేది నిర్మూలించగలిగిన వ్యాధి అని ఈ వ్యాధితో బాధపడుతున్న వారు దేనికి భయపడకూడదు అని తెలిపారు. మన పరిసర ప్రాంతాలలో ఎవరికైనా వారము కంటే ఎక్కువగా దగ్గుతో బాధపడుతున్న, తేమలతో దగ్గు వస్తున్న గాని, జ్వరంతో బాధపడుతున్న కానీ, బలహీనంగా ఉన్నా గానీ, వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి టీబి నిర్ధారణ అయితే ఆరు నెలల మందులు వాడితే టిబి పూర్తిగా నయం అవుతు%శీ%దని వివరించారు. కావున ప్రజలందరూ తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా వారము కంటే ఎక్కువగా దగ్గుతో బాధపడుతుంటే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్, రెడ్ క్రాస్ సభ్యులు రమేష్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తొడుపునురి శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీలో ఉన్నత విద్యకు చేయూతనివ్వండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలో ఉన్నత విద్యకు చేయూతనివ్వాలని ఆర్జీ-3,అడ్రియాల డివిజన్ సీఎంఓఏ అధికారుల సంఘం నాయకులు సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ నూనవత్ బలరాం నాయక్ కు వినతిపత్రం అందించారు. ఈ ప్రాంతంలో విద్యార్థులకు సరియైన విద్యా సౌకర్యం లేదని వారు ఆయనకు తెలియజేశారు. ఇక్కడ నుంచి 20 కిలోమీటర్ల దూరంలోని గోదావరిఖని, ఎన్టీపీసీకి విద్యనభ్యసించడానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ ప్రాంతంలో సింగరేణి సహకారంతో సీబీఎస్ఈ సిలబస్ తో కూడిన కార్పొరేట్ పాఠశాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి స్థాయి అధికారుల సంఘం సి.ఎం.ఓ.ఏ(బ్రాంచ్ ) కమిటీ జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, ఆర్జీ-3 %ఓ% ఏపీ ఏరియా సి.ఎం.ఓ.ఏ. కమిటీ ప్రెసిడెంట్ సి.హెచ్. వెంకటరమణ, ఉపాధ్యక్షులు టీ.నాగేశ్వర్ రావు, శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ గ్రంధి శ్రీనివాస రావు, జాయింట్ సెక్రటరీ పంజాల రమేష్ గౌడ్, సత్యనారాయణ, ట్రెజరర్ శ్రావణ్ కుమార్, జాయింట్ ట్రెజరర్ పులి మహేందర్ లు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 లో 51.75 లక్షల టన్నులు...అడ్రియాలలో 13.18 లక్షల టన్నుల ఉత్పత్తి

### -జీఎంలు సుధాకర్ రావు,వేంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా బొగ్గు ఉత్పత్తి వివరాలను శుక్రవారం ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఏప్రిల్-2023 నుంచి ఫిబ్రవరి-29 వ తేదీ వరకు ఓసీపీ-1,2లలో 49.50 లక్షల టన్నులకు 51.75 లక్షల టన్నుల ఉత్పత్తి తో 105 శాతం, అడ్రియాల గనిలో 15.91 లక్షల టన్నులకు 13.91 లక్షల టన్నులతో 83 శాతం ఉత్పత్తి సాధించారు. ఓసీపీ-1 సి.హెచ్.పి ద్వారా 76.20 లక్షల టన్నులు బొగ్గు రవాణా జరిగింది. ఓసీపీ-1,2 లలో 489 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి(మట్టి)కి 378 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించారు. అడ్రియాల గని ద్వారా 12.49 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగింది. ఓసీపీ-1 సీ.హెచ్.పీ ద్వారా గత నెల 24,29 వ తేదీలలో 18 రేకుల బొగ్గు రవాణా చేసి రికార్డు సృష్టించారు. ఫిబ్రవరి నెలలో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 4.80 లక్షల టన్నులకు గాను 6.78 లక్షల టన్నులతో 141 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించారు. 8.71 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఓసీపీ-2 ఉపరితల గని విస్తరణ కోసం చేపట్టినటువంటి భూసేకరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు. ఫిబ్రవరి నెలలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాకు నిర్దేశించిన 1.27 లక్షల టన్నులకు గాను 1.37 లక్షల టన్నులు అనగా 108 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు,1.38 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. 3 సీమ్ పంచ్ ఎంట్రీలను ప్రారంబించుకోవడం, భవిష్యత్తులో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పని చేయడానికి కృషి చేస్తామన్నారు. అందరము కలిసి కట్టుగా పనిచేసి భద్రత తో నిర్దేశించిన లక్ష్యాలను సాధించు కోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయని, ఈ ఆర్థిక సంవత్సరానికి ఏరియా లకు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించడానికి అందరము కృషి చేయాలని జీఎం లు పిలుపునిచ్చారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**సూర్య ఓదెల**



ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో శుక్రవారం రోజు ఎంజిఎన్ఆర్ ఈ జి ఎస్ పథకంలో లో భాగంగా, 10 లక్షల నిధులతో అంతర్గత సి సి రోడ్లకు మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పిట్టల సరిత, మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్ , యాదగిరి శంకర్, యాదగిరి రంజిత్, కందుల అశోక్ ,రమేష్ ,పెద్దిరెడ్డి రఘుపతి రెడ్డి, అనిల్ రెడ్డి ,రాజకుమార్, సమ్మయ్య దొడ్ల బాబురావు ,ప్రశాంత్ , జక్కయ్య, కృష్ణారెడ్డి ,బండి శ్రీధర్, శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన బత్తిని నర్సయ్య దయాలసిస్ సమస్యతో బాధపడుతున్నారనే విషయం తెలియగానే మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి సహాయం చేయాలని నిర్ణయం తీసుకొని లైన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ వారి దృష్టికి తీసుకెళ్లారు. లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ మరియు బెల్లం శ్రీనివాస్ లు స్పందించి సహాయం చేయడానికి ముందుకు రాగా వెంటనే మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మరియు లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో వారి కుటుంబానికి 5000 రూపాయలు మరియు నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సభ్యులు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సహాయం చేయడానికి వీలైనంత వరకు సిద్ధంగా ఉంటారని, విషయం తెలిసిన వెంటనే స్పందించిన లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ మరియు బెల్లం శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు కళాధర్ రెడ్డి, తీగల శ్రీధర్,నవీన్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష...

### - గైర్హాజరైన 300 మంది విద్యార్థులు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో శుక్రవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ -1 పరీక్ష జరగగా (5177)మంది పరీక్షకు హాజరు కాగా, (300) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు. జనరల్, వొకేషనల్ కలిపి జిల్లాలో (5477) మంది ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు (4331) మందికి గాను (4138) మంది హాజరు కాగా, (193) మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ (1146) మందికి గాను (1039) మంది హాజరు కాగా (107) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా జిల్లాలో 94.52 శాతం హాజరయ్యారని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు.

